ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 19-03-2026 పేజీలు : 16



## కరెంట్ షాక్‌తో యువకుడు మృతి



దండేపల్లి, మార్చి18(విజన్ఆంధ్ర): మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నంబాల గ్రామంలో దుర్ఘటన చోటుచేసుకుంది. దండేపల్లి ఎస్సై తహసినోద్దీన్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .నంబాల గ్రామానికి చెందిన దాసరి చంద్రశేఖర్ బుధవారం ఉదయం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి మోటార్ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి భార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి అండగా ఉన్న చంద్రశేఖర్ ఆకస్మిక మరణంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఆచార్య.. పిల్లలతో పని చేయించడం భావ్యమా ...

-- స్కూల్ పిల్లలతో బరువైన పనులు

---బాల కార్మిక హక్కులకు ఉపాధ్యాయులు తిలోదకాలు

-- మిర్యాలగూడలోని రెండు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో పని చేయిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు





2 పేజీలో...

## నియోజక వర్గంలో అభివృద్ధికి సహకరించండి అధ్యక్షా



- అసెంబ్లీ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వేడుకోలు

13 పేజీలో...

## యుద్ధం ఉన్నా సిలిండర్లు సిద్ధం

తెలకపల్లి, మార్చి 18 (విజన్ ఆంధ్ర) ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో యుద్ధం జరుగుతున్నా తెలకపల్లి మండల కేంద్రంలోని వ్యాపార కేంద్రాలలో వంట గ్యాస్ సిలిండర్లు ప్రత్యక్షమవుతున్నాయి నిబంధనలకు విరుద్ధంగా వంట గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారు బహిరంగంగా సిలిండర్ల వాడకం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా వ్యాపార సంస్థల్లో వంట గ్యాస్ సిలిండర్ ఉపయోగాన్ని నిషేధించింది అయినా కొందరు తమకేం పట్టనట్టు గ్యాస్ సిలిండర్ల వాడకాన్ని జోరుగా



కొనసాగిస్తున్నారు.

## ఎస్సార్ నాయక్ నగర్‌లో కరెంట్ సమస్యలు

- డీఈకు వినతి

-వేసవికి ముందు మెయింటెనెన్స్ చేపట్టాలని స్థానికుల డిమాండ్

2 పేజీలో...

## గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర) : గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునే వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు అంటూ కొన్ని మీడియాల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గద్వాల పట్టణంలోని రాఘవేంద్ర, ధనుష్ హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పై అక్కడి యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. 6 పేజీలో...

### అకాల ఈదురు గాలుల వర్షానికి

## రైతు పంట నేలమట్టం

- రాత్రికి రాత్రి పంట నాశనం అవడంతో రైతుకు తీవ్ర నష్టం

మర్పల్లి, మార్చ్ 18 (విజన్ ఆంధ్ర)వికారాబాద్ జిల్లా, మర్పల్లి మండలం, దామస్తాపూర్ గ్రామానికి చెందిన రైతు పడమటి మల్లేష్ సాగుచేసిన పంట అకాల వర్షాల కారణంగా పూర్తిగా నష్టపోయింది. రైతు తనకు చెందిన సుమారు 2 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేయగా, మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు పంట మొత్తం నేలమట్టమైంది. మంచి దిగుబడి ఆశతో సాగు చేసిన పంట ఒక్కరాత్రిలోనే నాశనం కావడంతో రైతు మల్లేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడిందని, అప్పులబాధ మరింత పెరిగిందని ఆయన తెలిపారు.గ్రామంలోని ఇతర రైతులు కూడా అకాల వర్షాల వల్ల నష్టపోయినట్లు తెలిపారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులకు ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు పెద్ద దెబ్బగా మారుతున్నాయని



వాపోతున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

# ఆచార్య.. పిల్లలతో పని చేయించడం భావ్యమా .....

**-- స్కూల్ పిల్లలతో బరువైన పనులు**

**---బాల కార్మిక హక్కులకు ఉపాధ్యాయులు తిలోదకాలు**

**-- మిర్యాలగూడలోని రెండు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో పని చేయిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు**

మిర్యాలగూడ, మార్చ్ 18 (విజన్ ఆంధ్ర): బాల కార్మికులను గుర్తించి వారిని బడిలో చేర్పించి రేపటి పౌరులను తయారు చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేకంగా బాల కార్మిక చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేస్తున్నప్పటికీ బాల కార్మికుల హక్కులను కాపాడాల్సిన ఉపాధ్యాయులు మాత్రం ప్రభుత్వ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ మైనర్ పిల్లలతో బరువైన వస్తువులను ఎత్తిస్తూ చదువుకోవాల్సిన సమయంలో సామానులను ఎత్తిస్తున్నారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తును నిర్మిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ఉపాధ్యాయులు తరగతి గదిలో ఉండాల్సిన విద్యార్థులను తరగతి బయటకు తీసుకువచ్చి చెప్పకూడని పనులను చెప్పుతూ పసి మనసులను గాయం చేస్తున్నారు... స్కూల్ సమయంలో తరగతి గదిలో చదవాల్సిన ఆ విద్యార్థులు పాఠశాల బయట నుండి వస్తువులను ఎత్తుకెళుతూ విద్యావ్యవస్థకే మచ్చ తీసుకువచ్చేలా వ్యవహరించిన ఆ రెండు పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవాలని మేధావులు అభిప్రాయం వ్యక్తం. ఇది మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు మోడల్ స్కూల్ తో పాటు ఈదులగూడాలో ఉన్న యుపిఎస్ స్కూల్ లో వెలుగు చూసిన సంఘటన. మిర్యాలగూడ లోని తుంగపాడు మోడల్ స్కూల్లో కొన్ని రోజుల క్రితం ఉపాధ్యాయులందరూ చూస్తుండగా కొంతమంది మైనర్ విద్యార్థులతో పాఠశాల ఫర్నిచర్ ను ఎత్తి మోపిస్తుండడం విడ్డూరం. అదేవిధంగా రెండు రోజుల క్రితం మిర్యాలగూడలోని ఈదులగూడ యూపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దగ్గర ఉండి పాఠశాలలో చదువుతున్న మైనర్ విద్యార్థులతో బహిరంగంగా రోడ్డు మీద ఆగి ఉన్న లారీ లో నుండి సామానులను పాఠశాలలోకి ఎత్తుకెళ్లడం జరిగింది... ఇది చూసిన పలువురు మేధావులు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన పిల్లలతో ఇంత బహిరంగంగా వస్తువులను మోయిస్తూ పనులు చేయించడం ఏంటని బహటంగానే విమర్శిస్తున్నారు. సాక్షాత్తు మండల విద్యాధికారి కార్యాలయ ఆవరణలోనే ఉన్నటువంటి ఈ పాఠశాలలో పిల్లల చేత పనులు చేయించడం గమనార్హం. ఇదే విషయమై మండల విద్యాధికారి ధర్మానాయక్ వివరణ కోరగా పాఠశాల లో చదువుతున్న విద్యార్థులతో పనులు చేయించడం నేరమని, ఈ విషయం తన దృష్టికి వచ్చిందని దీనిపై విచారణ జరిపి ఉన్నతాధికారుల ఆదేశాలతో తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎస్సార్ నాయక్ నగర్‌లో కరెంట్ సమస్యలు

**- డీఈకు వినతి**

**-వేసవికి ముందు మెయింటెనెన్స్ చేపట్టాలని స్థానికుల డిమాండ్**



కుత్బుల్లాపూర్, మార్చి 18: (విజన్ ఆంధ్ర); ఎస్సార్ నాయక్ నగర్ పరిధిలో తరచూ కరెంట్ నిలిచిపోతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి జీడిమెట్ల ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసులను కలిసి వినతి పత్రం అందజేశారు. అపురూప కాలనీ, జనప్రియ, మోడీ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో గాలివానల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. డీఈ శ్రీనివాసులు స్పందిస్తూ, మెయింటెనెన్స్ పనులు చేపట్టి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## విజన్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

**- నవోదయ ర్యాంకర్లకు సత్కారం**



వెంకటాపురం (నూగూరు) మార్చి 18 (విజన్ ఆంధ్ర) ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రము లోని విజన్ స్కూల్‌లో బుధవారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. యువతరం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలుసుకుని, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో ముందుకు సాగాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి ప్రాముఖ్యత, తెలుగు నూతన సంవత్సర విశిష్టత వంటి అంశాలను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా, పాఠశాలకు గౌరవం తీసుకొచ్చిన నవోదయ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు రామటెంకి శ్రేష్ట, కందుకూరి మేఘనాలను ప్రత్యేకంగా సత్కరించారు. వారి ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల నిర్వాహకులు బాహుబలేంద్రుని వెంకటరామా రావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి విలువలను కూడా అలవరుచుకోవాలని, అదే నిజమైన విద్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొనగా, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తూ సహకరించారు. మొత్తం మీద ఈ ఉగాది వేడుకలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవ భావాన్ని పెంపొందించేలా విజయవంతంగా నిర్వహించబడ్డాయి..

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్



మంగళవారం రోజు రాత్రి బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ని జమా మసీద్‌లో మజీద్ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతా వరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కమిటీ నిర్వహించిన దువాలో సీ.పీ పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మ పరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి నిజామాబాదుకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీ జాన్ రెడ్డి , బాల్కొండ ఎస్సై శ్రీ శైలంధర్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అభ్యర్థులు ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాలి



మందమర్రి,మార్చి 18(విజన్ ఆంధ్ర) : ఇటీవల జరిగిన క్యాతనపల్లి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేసిన అభ్యర్థులందరూ తమ ఎన్నికల ఖర్చు వివరాలను మార్చి 27 లోపు సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘ ఆదేశాను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. ఖర్చు వివరాలు నమోదు చేసే నిర్ణీత ఫారాలు మున్సిపల్ కార్యాలయంలో లభిస్తాయని,రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, ఫలితాలు వెల్లడైన 45 రోజుల్లోపు ఈ వివరాలు అందజేయాలని తెలిపారు. గడువులోగా వివరాలు సమర్పించని అభ్యర్థులపై ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## ఎల్వాత్ శివార్లలో అక్రమ మొరం రవాణా నిరోధానికి పటిష్ట చర్యలు

తానూర్, మార్చ్ 18(విజన్ ఆంధ్ర): తహసీల్దార్ ఆదేశాల మేరకు ఎల్వాత్ గ్రామ శివార్లలోని సర్వే నంబర్ 177లో గల 61.33 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు, సుమారు 35 నుండి 40 ఎకరాల్లో జరుగుతున్న అక్రమ మొరం రవాణాను అరికట్టేందుకు సరిహద్దుల వెంబడి బ్యారికేడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు, సర్వేయర్ పవార్ కిషన్, గిర్దావర్ సాయికిరణ్, వీఆర్వో రవికుమార్, చైన్ మ్యాన్ శశికాంత్ తదితరులు సరిహద్దులను గుర్తించారు.



# గంభీరావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

## -రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -కలెక్టర్ గరీమ అగ్రవాల్



గంభీరావుపేట, మార్చి -18 (విజన్ ఆంధ్ర) రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సీ)లో కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు, మందులు ఇచ్చే గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది, ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, సర్పంచ్ మల్లుగారి పద్మ, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, డాక్టర్ సృజన్ సిహెచ్ఓ రమేష్ , డాక్టర్ వినయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో

# వీర హనుమాన్ విజయాత్ర కరపత్రం ఆవిష్కరణ

## -ఈనెల 28 శనివారం వీర హనుమాన్ విజయయాత్ర విజయవంతం చేయండి

### -విశ్వహిందూ పరిషత్ జగిత్యాల శాఖ

జగిత్యాల ఆర్ సి మార్చి 18 విజన్ ఆంధ్ర ) : పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28 శనివారం రోజున జరిగే వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాన్ని జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ ఉపాధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి గార్ల చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28 శనివారం రోజున స్థానిక మదలేశ్వర స్వామి ఆలయం నుండి మంచినీళ్ళ బావి టవర్ సర్కిల్ తహసిల్ చేరస్తా జంబి గద్దె వరకు వీర హనుమాన్ విజయాత్ర జరుగునని, ఈ యాత్రలో హిందూ బంధువులు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు కూడా హిందూ సంఘటితం కొరకే ఈ వీర హనుమాన్ విజయాత్రలో పాల్గొని హిందువుల ఐలోక్యతను చాటాలని వారు కోరారు



# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు ఖాతాదారులు వినియోగించుకోవాలి...

## ఖాతాదారుల సేవలను బ్యాంకు ఉద్యోగులు....

## కేశవపట్నం బ్యాంకు ఉద్యోగుల సేవలు అభినందనీయం...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చి 18) : తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను ఖాతాదారులు మండల ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని రీజినల్ మేనేజర్ బడుగుల బాలనాగు ఖాతాదారులకు సూచించారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులకు బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు రీజినల్ మేనేజర్ బాలనాగు ముఖ్యఅతిథిగా జరై మాట్లాడారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు ప్రజలకు అనేక సేవలు అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కేశవపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పి శ్రీనివాసరెడ్డి, ఉద్యోగులు ఖాతాదారులతో, బ్యాంకు ఉద్యోగులు మమేకమై బ్యాంకు సేవలను ఖాతాదారుల ముంగిట్లో కి తీసుకువెళ్లి సోదర భావంతో సేవలందిస్తున్నట్లు సదస్సుకు హాజరైన ఖాతాదారులను ను చూస్తే బ్యాంకు ఉద్యోగుల సేవలు అర్థమవుతున్నాయని, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి సేవలతో పాటు ఉద్యోగుల సేవలు అభినందనీయమని కొన్ని ఆడారు. బ్యాంకు



పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన అంతం బాపురెడ్డి అనే రైతు ఇటీవల ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందగా బ్యాంక్ ఆధ్వర్యంలో మంజూరైన ప్రమాద బీమా 20 లక్షలు మంజూరు కాగా బ్యాంక్ ఆధ్వర్యంలో చెక్కు ను బ్యాంకు నిబంధనల మేరకు నామిని అయినా అతని భార్య అంతం భాగ్యమ్మ కు చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఖాతాదారులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఎస్ ఎం ఓ సుబ్బారావు డి ఎఫ్ ఐ దేవరాజు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలు ప్రవేశం పొందిన ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని...

## అభినందించిన కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 18) నవోదయ పాఠశాలలో ప్రవేశం చెందిన కేశవపట్నంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థిని పంజాల ఆద్య. పాఠశాల కరస్పాండెంట్ గుర్రం వెంకటేశం ప్రిన్సిపాల్ ఎం సి మాధ్యూ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటేశం మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గల ఆల్ఫ్రేడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న పంజాల ఆద్య నవోదయ పాఠశాలలో ప్రవేశం కోసం పోటీ పరీక్ష వ్రాయగా 88.75 శాతం మార్కులు సాధించి జిల్లాలో 57 ర్యాంకు పొంది నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందిందని, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన, ఆద్యను ఆల్ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో అభినందన సభ



ఏర్పాటు చేసి అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం కరస్పాండెంట్ గుర్రం వెంకటేశం, ప్రిన్సిపల్ మాథ్యూ, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

## సర్పంచ్ రావుల లవణ్య -శ్రీనివాస్

ముధోల్ :మార్చ్ 18:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలం అష్ట గ్రామంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ అల్పాహారం పంపిణీ చేసి అభినందనలు పొందారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు పాలు, బిస్కెట్లు అందజేసి వారి ఆరోగ్యం, ఉత్సాహాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆకలి, అలసటకు లోనవకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకోవడం ప్రశంసనీయం అని స్థానికులు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివిన పాఠాలను నమ్మకంతో రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. పరీక్షలు జీవితంలో ఒక ముఖ్యమైన దశ మాత్రమేనని, భవిష్యత్తును నిర్మించుకునే మార్గంలో ఇది మొదటి అడుగు అని వివరించారు. విద్యార్థుల అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ తరఫున ఎప్పటికప్పుడు సహకారం అందిస్తామని, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయమే గ్రామాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని సర్పంచ్ తీసుకున్న ఈ మంచి నిర్ణయాన్ని అభినందించారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని సూచించారు.

# మాదకద్రావ్యాల నిర్మూలనపై ప్రజలకు,విద్యార్థులకు అవగాహన

## - డీఎస్పీ పి రమేష్ కుమార్



గాదిగూడ, మార్చి 18(విజన్ ఆంధ్ర): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం గాదిగూడ మండల కేంద్రంలోని గాదిగూడ,మెడిగూడ,రాంపూర్, లోకారి (బి) గ్రామాల ప్రజలకు యువతి యువకులకు కేజీబీవీ పాఠశాల వింద్యార్థినిలకు గాదిగూడ ఎస్సై రమ్యా ఆధ్వర్యంలో పోలీస్ శాఖ అధికారులు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ పి. రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గుడుంబా,బెల్లం, గంజాయి, డ్రాక్స్, వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వాటికీ విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందాన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సర్పంచ్ చంద్రకళ రాజు,మండల తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీవో గంగాధర్,డిప్యూటీ తహసీల్దార్ విలాస్,సర్పంచులు హేరేకుంరా జంగు,కొడప ఆనంద్ రావ్,మాడవి తనాజీ,ఎక్సైజ్ సిబ్బంది,విద్యార్థులు,అటవీ శాఖ సిబ్బంది,ప్రజలు,పాల్గొన్నారు.

# సులానగర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

## - 263 మందికి వైద్య సేవలు



టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 18 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ఏరియా హాస్పిటల్ వైద్యులచే సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 263 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. స్క్రీనింగ్ చేసిన వారిలో 41 మందిని ఎక్స్‌రే, స్కానింగ్ వంటి అదనపు పరీక్షల కోసం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కొత్తగూడెంకు రిఫర్ చేశారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ బసంతి, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సందీప్, ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ సుజన్, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మా, కంటి వైద్యురాలు డాక్టర్ సాయి రచన, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సాధన పాల్గొని రోగులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్ సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. రోగులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుని, సేవలను మెరుగుపరచాలని సూచనలు చేశారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్‌కు ప్రత్యేక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూల్ బంతి, తహసిల్దార్ వీరభద్రం, ఎంపీడీఓ మల్లీశ్వరి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీరామ్, ఎంపీవో గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, ఏఈ గణేష్, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, పవిత్ర, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ రాధామోహన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య సింగ్, నర్సింగ్ ఆఫీసర్ జగదాంబ, ఫార్మసీ ఆఫీసర్లు కిరణ్ కుమారి, రజిత, పల్లె దవాఖాన వైద్యులు, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోరు మెకానిక్‌కు జీతాలు ఇవ్వని గ్రామ పంచాయతీలు



నడిగూడెం, మార్చి 18 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల నుంచి గత రెండు సంవత్సరాలుగా జీతాలు అందలేదని బోర్ మెకానిక్ నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలలో సర్పంచులు లేకపోయినా కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పరిపాలన కొనసాగుతున్నప్పటికీ, మండలంలోని అన్ని గ్రామాల్లో బోర్ల మరమ్మత్తులు తాను నిరంతరం నిర్వహిస్తున్నానని తెలిపారు. గ్రామాల ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో బోర్లను సమయానికి రిపేరు చేస్తున్నప్పటికీ, తనకు రావలసిన జీతం మాత్రం ఇప్పటివరకు చెల్లించలేదని ఆయన వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని తెలిపారు.

మండల పరిషత్ అధికారుల సూచనల మేరకు ఎంపీడీవో జీతాల చెల్లింపుపై ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్పందించకపోవడంతో తనకు జీతం అందలేదని నాగరాజు పేర్కొన్నారు. ఇప్పటికే ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచులు బోర్ల మరమ్మత్తుల కోసం తనను సంప్రదిస్తున్నారని ఆయన తెలిపారు. కనీస వేతనం లేకపోయినా సేవలు అందిస్తున్నానని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గత రెండు సంవత్సరాల జీతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సర్పంచులు, మండల అధికారులు తన పరిస్థితిని పరిగణలోకి తీసుకుని న్యాయం చేయాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం

నడిగూడెం,మార్చి 18 ( విజన్ ఆంధ్ర ): మానవతా హృదయానికి నిదర్శనంగా, బాల్య మిత్రులు కలిసి తమ సహచరుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974--75 విద్యాసంవత్సరంలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రులలో షేక్ మౌలానా (కత్తులు) ఒకరు. ఆయన కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించారు. మౌలానాకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాల్య మిత్రులు దాదాపు 50 సంవత్సరాల అనంతరం తిరిగి కలుసుకొని, తమ మిత్రుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, మౌలానా భార్యకు రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యండి అఫ్జల్, చిల్లంచర్ల సత్యనారాయణ, పున్నం గోపాలరావు, కొండా వెంకన్న, కొండా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు 'పరాభవ' నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీటిసి డా.కొప్పుల సైదిరెడ్డి



హుజూర్నగర్, మార్చి 19(విజన్ ఆంధ్ర ): హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ జెడ్పిటిసి డా.కొప్పుల సైదిరెడ్డి గారు 'పరాభవ' నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఆశలతో అడుగుపెడుతున్న ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఈ ఏడాది కాలం కలిసివచ్చి సమృద్ధిగా వానలు కురవాలని కోరుకున్నారు. పంటలు బాగా పండి రైతు కుటుంబాల్లో ఆనందం నిండాలని అభిలషించారు. గత పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ గారి నేతృత్వంలో తెలంగాణలో అద్భుత పాలన సాగిందని, అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు పండుగలా అమలు అయ్యాయని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ ఉగాది పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని డా.సైదిరెడ్డి పిలుపునిచ్చారు.

# మల్యాలలో రైతు సంఘం నాయకుడు నేరెళ్ల భూంరెడ్డి అరెస్ట్



మల్యాల, మార్చి 18 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రైతు ఐక్యవేదిక పిలుపునిచ్చిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం నేపథ్యంలో మల్యాల మండలంలో ఉద్రిక్తత నెలకొంది. రైతుల సమస్యలపై గళమెత్తుతున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బుధవారం రైతు సంఘం నాయకుడు నేరెళ్ల భూంరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యంగా: మొక్కజొన్న పంటకు తక్షణమే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులను వెంటనే జమ చేయాలని కోరారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, రైతుల సంక్షేమం కోసం తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు

# గుడుపేటలో పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు

మల్యాల, మార్చి 18 (విజన్ ఆంధ్ర): మల్యాల మండలం గుడుపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఉచిత టీకా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని సుమారు 100 పాడి పశువులకు టీకాలు వేయించినట్లు తెలిపారు. పశువులకు సోకే ప్రమాదకరమైన వ్యాధులను ముందస్తుగా అరికట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ఉచిత టీకా కార్యక్రమాన్ని చేపట్టిందని ఆమె పేర్కొన్నారు. పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు, పశువైద్య సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# గిరిజన నాయకుల అక్రమ అరెస్టులు ఖండనీయం -- సేవాలాల్ సేన ఆగ్రహం

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 18 హైదరాబాద్ నగరంలోని సోమాజిగూడలో జరగనున్న చర్చా సమావేశానికి వెళ్తున్న గిరిజన సంఘ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం పట్ల సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జి ఎల్ ఎస్ – జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా రవి రాథోడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ పుణ్యక్షేత్రాన్ని మద్దిమడుగు నల్లమల్ల అడవి ప్రాంతానికే పరిమితం చేయడం సరైంది కాదన్నారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే సేవాలాల్ మహారాజ్ విగ్రహం మరియు మందిరాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చర్చా సమావేశానికి వెళ్తున్న బంజారా గిరిజన సంఘ నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, రాష్ట్ర నాయకులను హైదరాబాద్‌కు వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు. గిరిజనుల హక్కుల కోసం మా ఉద్యమం కొనసాగుతుంది అని భూక్యా రవి రాథోడ్ స్పష్టం చేశారు.

# ఉద్యమ సేవకు గుర్తింపుగా గోవర్ధన్ రెడ్డికి ఘన సత్కారం



చేవెళ్ల,మార్చి 18 (విజన్ ఆంధ్ర): ఉద్యమకారుల హక్కుల సాధనలో గోవర్ధన్ రెడ్డి సమర్థంగా ముందుండాలని కోరుకుంటున్నాం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్యాంపెయినింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చేవెళ్ల మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ను గోవర్ధన్ రెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ... సున్నపు వసంతం, ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో గోవర్ధన్ రెడ్డి కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవ్వానోళ్ల మల్లేష్, ఎన్ను శివశంకర్ రెడ్డి, బీరపోల్లా మాణికుమార్, జెగళ్ల నర్సిములు, సీనియర్ జర్నలిస్టు, ప్రజా హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు కడమంచి ఆనంద్, మైనారిటీ నాయకుడు సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాల నడుమ ముందస్తు ఉగాది సంబరాలు

## - శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ప్రత్యేక వేడుకలు

నడిగూడెం, మార్చి 18 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ ప్రాశస్త్యాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ సులోచన, కరస్పాండెంట్ బుస్సా మహేష్, విద్యార్థులకు వివరించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో విద్యార్థులందరికీ శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని కొత్త కుండలో తయారు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, సిరాజ్, రాంబాబు, లక్ష్మి, నిషిత, భవాని, మల్లిక, రజియా, వీర కుమారి, జ్యోతి, నాగమణి, స్వప్న, శిరీష, విజయ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ కృష్ణవేణి హైస్కూల్ లో ముందస్తు ఉగాది వేడుకలు

నస్పూర్, మార్చి 18 (విజన్ ఆంధ్ర) : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్ విద్యానగర్ సిసిసి లో బుధవారం ఉగాది పండుగను ముందస్తుగా మార్చి 18న ఘనంగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ్, లక్ష్మీ దేవి దేవుళ్లకు పూజలతో ప్రారంభమైంది. పూజలో భాగంగా బక్షాలు, ఉగాది పచ్చడి నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజ కార్యక్రమం పండుగకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చింది. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ దేవన్న ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, కొత్త ఆరంభాలు, సంతోషం, సమృద్ధి సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా తెలుగు ఉపాధ్యాయురాలు సుజాత నిర్వహించిన ఉగాది థీమ్ ప్రత్యక్ష ప్రదర్శనగా నిలిచింది. పూలు, కుండలు, ప్లకార్డులతో అలంకరించిన ఈ ప్రదర్శన ద్వారా ఉగాది పండుగ యొక్క విశిష్టతను వివరించారు. అలాగే ఉగాది పచ్చడిలో ఉండే ఆరు రుచులు (షడ్రుచులు) తీపి, కారం, చేదు, ఉప్పు, వగరు, పులుపు జీవితం లోని విభిన్న అనుభవాలను సూచిస్తాయని వివరించారు. తదనంతరం విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో ఉగాది పాటలకు అనుగుణంగా కోలాటం నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల కేరింతలు, ఉత్సాహం కార్యక్రమానికి మరింత పండుగ శోభ వర్ణం చేకూర్చాయి. మొత్తంగా ఈ వేడుకలు ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్

కొల్లాపూర్ మార్చి 18 : (విజన్ ఆంధ్ర) కొల్లాపూర్ మున్సిపల్ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మున్సిపల్ పట్టణంలో కొనసాగుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులన్నీ గడువు లోపు పూర్తి చేయాలని ప్రతి రోజు క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మురుగునీటి కాలువలు, రోడ్లు శుభ్రం గా ఉంచాలని చెప్పారు. పట్టణంలో ఆదాయ వనరులను సమకూర్చుకొని, పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 100 శాతం పన్ను వసూలు చేయాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు.

అనంతరం కొల్లాపూర్ పట్టణంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మాణంలో ఉన్న మున్సిపల్ భవనాన్ని పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.



కొల్లాపూర్ పట్టణంలోని ఆర్ఐడీ పాఠశాలలో కొనసాగుతున్న 10వ తరగతి హిందీ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి, వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, అదనపు కలెక్టర్‌కు శాలువాతో సత్కారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 18, (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా జీరో అవర్ లో రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే ప్రసంగించారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11లక్షల 72వేల ఎకరాలలో 10లక్షల మంది రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారని తెలిపారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 3లక్షల 50వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు అవుతుందని ఇది రాష్ట్రంలో 1/3వంతు ఉంటుందని వెల్లడించారు. అయితే రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు పంటను అమ్ముకునేందుకు మద్దతు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2400 ఉండగా వ్యాపారస్తులు మాత్రం 1600 నుండి 1700 లకే కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గతంలో కూడా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. దీనిపై శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందిస్తూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అత్యంత ప్రముఖ్యత కలిగిన అంశమని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారని అందువల్లనే సభకు రాలేకపోయారని అన్నారు. తప్పకుండా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులకు మద్దతు ధర లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

# సేంద్రియ వ్యవసాయంతోనే రైతులకు లాభాలు

## రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలి

మల్హర్, మార్చి 18 విజన్ ఆంధ్ర : సేంద్రియ వ్యవసాయం పై ప్రధాన సదస్సు మంగళవారం రోజున తాడిచర్ల రైతు వేదిక లో రైతులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, తగిన మోతాదుల ఎరువుల వాడకం, భూసార పరీక్షలపై ఏఈఓ పృథ్వీరాజ్ అవగాహన కల్పించడం జరిగింది. రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తరపున సలహాలు సూచనలు, సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. రైతులకు తాడిచర్ల గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా క్యాలెండర్, టోపీలు ,పెన్స్, బుక్స్, మరియు గోనె సంచీలను ఇవ్వడం జరిగింది. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ లో భాగంగా షార్ప్ ఎన్.జి.ఓ సంస్థ నుండి కృషి సఖి లను సి.ఆర్. పి లను జిల్లాలోని 10 మండలలోని 20 గ్రామాలను ఎంపిక చేసి రైతులకు సేద్యం వ్యవసాయం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల గ్రామ సర్పంచ్ బండి స్వామి ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, తాడిచర్ల ఏఈఓ పృథ్వీ, సిఆర్పిలు సూరం స్వప్న, రామిడి సమత, రైతులు పాల్గొన్నారు.

# కేజీబీవిని తనిఖీ చేసిన తహసీల్దార్ -కె రవి కుమార్



మల్దూర్, మార్చి 18 విజన్ ఆంధ్ర : విద్యార్థులకు ప్రభుత్వ ఇచ్చిన మెనూ ప్రకారం భోజనం అందించాలని తాసిల్దార్ కే రవికుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మండలంలోని దుబ్బపేట కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోనే విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్, స్టాక్ రూమ్, విద్యార్థులకు భోజనం అందించే వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, మెనూలో ఎలాంటి లోటు పోటు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ కొండ రాజమ్మ

మల్దూర్, మార్చి 18 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలోని పివి నగర్ గ్రామంలో ఇటీవల మరణించిన కండెల సమ్మయ్య కుటుంబాన్ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ బుధవారం పరామర్శించి రైస్ బ్యాగ్ తో పాటు నిత్యావసర సరుకులు అందజేసి అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వార్డు సభ్యులు గొట్టం లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల రాజేందర్, బిస్కుల అశోక్ మాజీ వార్డు సభ్యుల నారాయణ, మధు, జగన్, విష్ణు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడికొండ గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు

అలంపూర్ మార్చి 18 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని మేడికొండ గ్రామంలో బుధవారం రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టారు. ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ సహకారంతో, ఐజ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడికొండ లక్ష్మీకాంత రావు నేతృత్వంలో ఈ పనులు నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ లైజమ్మ అశోక్, ఉప సర్పంచ్ రాధా తిమ్మప్ప ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో అపరిశుభ్రత వల్ల విద్యార్థులు ఇబ్బంది పడకుండా మట్టి వేయించి శుభ్రపరిచారు. అదేవిధంగా గ్రామంలోని అన్ని వార్డుల్లో మట్టి రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేశారు.

ఈ సందర్భంగా మేడికొండ లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ మేడికొండ గ్రామ అభివృద్ధికి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ సేవలు అమూల్యమైనవని తెలిపారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వెంటనే స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకుడిగా ఆయన నిలుస్తున్నారని కొనియాడారు. గ్రామ



ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న సంపత్ కుమార్ మేడికొండ గ్రామానికి మరింత అభివృద్ధి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువే రైతుకు ఏటికేడూ.. పాడితోనే ఇంటింటా సిరుల జల్లు!

పెన్ పహాడ్, మార్చి 18 ( విజన్ ఆంధ్ర) వ్యవసాయం కేవలం భూమితో చేసే సాగు మాత్రమే కాదు, పశుసంపదతో పెనవేసుకున్న ఒక జీవనధార అని, ఆ ధారను లాభసాటిగా మార్చుకున్నప్పుడే రైతు ఇంట సిరులు కురుస్తాయని అసిస్టెంట్ డైరెక్టర్ వెంకన్న ఉద్ఘాటించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, బుధవారం మండల పరిధిలోని జల్మాల్ కుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బొడ్రాయి వద్ద వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో 2025–26 సంవత్సరానికి గాను 'లాభసాటి పశుపోషణ'పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏడీ వెంకన్న మాట్లాడుతూ.. నేటి కాలంలో ప్రకృతి వైపరీత్యాలు, అస్థిరమైన మార్కెట్ ధరల వల్ల పంట సాగు ఒడిదుడుకులకు లోనవుతున్న తరుణంలో, రైతును ఆదుకునే ఏకైక భరోసా 'పశుపోషణే'నని పేర్కొన్నారు. "రైతు కష్టానికి పశువు తోడైతే, ఆ ఇంట దారిద్ర్యం ఉండదు" అని పలు ఉదాహరణలతో రైతులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. శాస్త్రీయమైన మేత యాజమాన్యం,



సకాలంలో టీకాలు, మరియు పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే పాడి పరిశ్రమ ఒక లాభదాయకమైన 'అక్షయపాత్ర'లా మారుతుందని ఆయన సూచించారు. స్థానిక సర్పంచ్ జామ నాయక్ మాట్లాడుతూ, గ్రామీణ రైతాంగం కేవలం సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సాంకేతిక అవగాహనను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ జయసుధ, గోపాలమిత్ర, వార్డ్ మెంబర్స్,స్థానిక పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత

గంభీరావుపేట మార్చి 18 (విజన్ ఆంధ్ర) :గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తనిఖీల లో భాగంగా , గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో వ్యాక్సిన్ నిలువల వ్యాక్సిన్ క్యారియర్సు శీతలీకరణ పరిశీలించి, టీకా ఇచ్చిన వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాల్సిందిగా సూచిస్తూ, ఉపకేంద్ర పరిధిలో గల 0-5 సంవత్సరాల పిల్లలకు సరైన కాలంలో టీకాలు ఇప్పించవలసిందిగా మరియు కేంద్ర ఆరోగ్య పథకాల నిర్దేశిత లక్ష్యాలు సాధించవలసిందిగా వైద్య సిబ్బందికి దిశా నిర్దేశించినారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, డాక్టర్ అభినయ్, సి హెచ్ ఓ రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి

ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. గృహ అవసరాలకు గ్యాస్ బుకింగ్ సంబంధించి గతంలో వచ్చిన మెసేజ్లో ఉన్న తదుపరి బుకింగ్ తేదీ చూసుకుని ఆ తేదీకి మాత్రమే బుకింగ్ చేయాలని, గ్యాస్ బుక్ చేసిన వారికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నిర్దేశిత సమయంలోగా వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద గందరగోళం నివారించేందుకు ఓటిపి వచ్చిన వారికి ఒక లైన్ ఏర్పాటు చేసి సిలిండర్లను సరఫరా చేయాలన్నారు. అలాగే ఓటిపి రాని వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ప్రతి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హెల్ప్ డెస్క్ వద్ద వినియోగదారులకు బుకింగ్ స్టేటస్, ఓటిపి సమాచారం, తదుపరి బుకింగ్ తేదీ, తదితర వివరాలను అందించాలన్నారు.గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే వారిపై అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 11 ఏజెన్సీల పరిధిలో గృహ అవసరాలకు సంబంధించి 1,76,366 , వాణిజ్య అవసరాలకు సంబంధించి 907 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు 2815 గృహ అవసరాల గ్యాస్ బుకింగ్ లు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాకు రోజుకు సుమారు 5000 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, గ్యాస్ కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ప్రజలు భవిష్యత్తులో గ్యాస్ కొరత రావచ్చేమోనని అనుమానాలతో ముందుగానే బుక్ చేసుకోవడం వలన ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు సిలిండర్ల కోసం బారులు తీరాల్సి వస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ నది అగ్రహారం వద్ద ఉన్న ధనుష్ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదాముకు సందర్శించారు. కేజీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, ఆయా గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, తదితరులున్నారు.

# ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి... మొర్రపూర్‌లో విషాదం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలంలోని మొర్రపూర్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. భూక్యా ఇషాన్ అనే బాలుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే... స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన అనంతరం ఇషాన్ సైకిల్‌పై బయటకు వెళ్తుండగా, మొర్రపూర్ గ్రామం నుంచి కంకర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అతను ప్రయాణిస్తున్న సైకిల్‌ను ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో ఇషాన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడు మహర్షి పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# విశ్వ దీప్తి లో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు

మల్హర్, మార్చి 18 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఉన్న విశ్వదీప్తి పాఠశాలలో ముందస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశం అని పాఠశాల కరస్పాండెంట్ సుదర్శనన్ తెలిపారు. విద్యార్థులు తెలుగు సంప్రదాయ దుస్తులు ధరించి పాటలు, నృత్యాలు మరియు కవితా పఠనం, ఉగాది పచ్చడి తయారు చేసే అందరికీ పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పిల్లలలో మత సామరస్యం పెంపొందించేందుకు దోహద పడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుదర్శనన్, వైస్ ప్రిన్సిపాల్ మెర్సీవర్గీస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తొర్రూరు హోటళ్లు రెస్టారెంట్ ల పై

# మెరుపు దాడి

### -డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ల ను గుర్తించిన అధికారులు

### - తహసిల్దార్ జి శ్రీనివాసరావు పర్యవేక్షణలో

తొర్రూర్ మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదేశాల ప్రకారం తొర్రూరు పట్టణంలో తహసిల్దార్ జి. శ్రీనివాసరావు గిర్దావరి ఎస్సై జి ఉపేందర్ ల పర్యవేక్షణలో పలు హోటల్లు రెస్టారెంట్లపై బుధవారం అక్రమ సిలిండర్ల వాడకంపై తనిఖీల్లో భాగంగా భద్రకాళి రెస్టారెంట్లో డొమెస్టిక్ సిలిండరు వాడినందున (ఒకటి నిండుది మరొకటి ఖాళీది) రెండు సిలిండర్లు కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ మరియు పలు హోటలపై ఆకస్మిక తనిఖీ చేసి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తహసిల్దార్ జి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి తొర్రూరు, ఎస్సై వారి సిబ్బంది మరియు సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు. హోటల్ యజమానులు రెస్టారెంట్లు నడిపే వారు ఎవరైనా డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ కు వాడినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు




తీసుకుంటామని తెలిపారు. తిరుమల భారత్ గ్యాస్ సప్లయర్స్ అధిక డబ్బులు తీసుకొని సిలిండర్లు అమ్ము తున్నట్లు అధికారుల దృష్టికి సిలిండర్ వినియోగదారులు తెలిపినారు.

# తెర్లుమద్ది గ్రామంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

## ... సర్పంచ్ దుర్గమ్మకు ప్రశంసలు

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్ది గ్రామంలో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామంలోని చిర్రం తిరుపతి ఇంటి నుండి మంగలి ఎల్లయ్య ఇంటి వరకు గత 10 సంవత్సరాలుగా డ్రైనేజీ సౌకర్యం లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండటం, దుర్వాసనలు వ్యాపించడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం వంటి ఇబ్బందులు ప్రజలను వేధించేవి. ఈ సమస్యను గమనించిన గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ మరియు వారి పాలకవర్గం, అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కేవలం రెండు నెలల వ్యవధిలోనే డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కలిగించారు. డ్రైనేజీ నిర్మాణంతో కాలనీ ప్రాంతం పరిశుభ్రంగా మారడంతో పాటు, మురుగు నీటి సమస్య పూర్తిగా నివారించబడింది. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ బైతి దుర్గమ్మ మరియు వారి పాలకవర్గాన్ని హృదయపూర్వకంగా అభినందించారు

# క్రీడలతో ఉన్నత స్థాయికి ఎదగాలి

## ---- ఎమ్మెల్యే మురళి నాయక్

నెల్లికుదురు, మార్చి 7,( విజన్ ఆంధ్ర): క్రీడలలో మెలుకువలు నేర్చుకొని ఉత్తమ విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. ఎస్ జి ఎఫ్ 69వ రాష్ట్రస్థాయి అండర్ 14 ఇయర్స్ బాలబాలికల సాఫ్ట్ బాల్ ఎంపిక క్రీడోత్సవాలు నెల్లికుదురు మండల కేంద్రంలోని సక్రెట్ హార్ట్ స్కూల్ నందు ఈనెల 7 నుండి 9 వరకు జరగనున్నాయి. శనివారం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఎంపిక ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో క్రీడలతో మెలికలు నేర్చుకొని క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు మండల కాంగ్రెస్ నాయకులు తాళ్ల సతీష్ కూతురు జ్ఞాపకార్థంగా ఉమ్మడి జిల్లా టీం కి టీ షర్ట్ లని మురళి నాయక్ చేతుల మీదుగా బహుకరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, నాయిని సత్యప్రాల్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, మల్లేశం, ఆర్గనైజర్ సెక్రెటరీ ఐలయ్య, ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ సత్యనారాయ, ఇమామ్, ప్రణయ్ గౌడ్, బిక్షపతి, మాధవి, సునీత, ప్రవీణ్, సునీల్, విజయ్ చందర్, రవి, మల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిమిక్రీ కళాకారుడు పొన్నం శ్రీనివాస్‌కు ఘన సన్మానం

?మల్యాల, మార్చి 18 (విజన్ ఆంధ్ర): మల్యాల మండలానికి చెందిన ప్రముఖ మిమిక్రీ కళాకారుడు పొన్నం శ్రీనివాస్‌ను మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం బుధవారం ఘనంగా సన్మానించింది.? ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మిమిక్రీ ఆర్టిస్ట్స్ టాలెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా ఆయన 'ఉత్తమ అవార్డు' అందుకున్నారు. ?స్థానిక కళాకారుడు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మల్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామంలోని కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాలకవర్గం తెలిపింది.



?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఈఓ, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి ద్వితీయ పరీక్ష...

బోధన్, మార్చి (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ,మండలంలో ఏర్పాటు చేసిన 12కేంద్రాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో కొనసాగినట్లు మండల విద్యాధికారి నాగయ్య పేర్కొన్నారు. బుధవారం ద్వితీయ భాష హిందీ, తెలుగు పరీక్షలకు మొత్తం 3070 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 3060 మంది విద్యార్థులు హాజరై 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించుటకు అధికారులు వివిధ పరీక్షా కేంద్రాలను సందర్శించారు. బోధన్ మండలంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాల సెంటర్, జూనియర్ కళాశాల సెంటర్‌లను ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, ఆర్మూర్ ఎంఈఓ రాజగంగారం పరిశీలించారు. అలాగే జూనియర్ కళాశాల హై స్కూల్ కేంద్రాన్ని బోధన్ తహసీల్దార్ విఠల్ సందర్శించారు. విజేత జూనియర్ కళాశాల కేంద్రాన్ని నిజామాబాద్ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ తేజావత్ బానోజి తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించబడినట్లు విద్యాధికారి పేర్కొన్నారు. సాలూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక పరీక్ష కేంద్రంలో 214మంది విద్యార్థులకు గాను 214మంది విద్యార్థులు హాజరు అయినట్లు మండల విద్యాధికారి రాజ మంజూష తెలిపారు.

## స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో భక్తులకు అన్నదానం

గద్వాల మార్చి 18 ( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం యందు ప్రతి అమావాస్య, శనివారం రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. మొక్కుబడి ఉన్న దాతలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అలాగే దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని భావించి ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అమావాస్య బుధవారం అన్నదాత సద్దలోనిపల్లి గ్రామ నివాసి ఎలుక ఆంజనేయులు తండ్రి ఎలుక తిమ్మయ్య స్వామి వారికి ఇచ్చిన మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ స్వామి అర్చకులు పాండు స్వామి అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో రైతులకు అపార నష్టం

**వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.**

**పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలి**

**బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చి 18 : మ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో గత రెండు రోజులుగా భారీ ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో గల భీమదేవరపల్లి సైదాపూర్ హుస్నాబాద్ అక్కన్న పేట తదితర మండలాల్లో మామిడి మరియు మొక్కజొన్న పంటలకు భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. దీనిపై వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.చేతికొచ్చిన పంట నేలరాలిపోవడంతో అన్నదాతలు హరిగోశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని స్పందించి వెంటనే ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఈసారి భారీగా మామిడి కాత వచ్చిందని దీనిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతన్నలకు దుఃఖమే మిగిలిందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి 1 తోలం బంగారం విరాళం



గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలంలోని శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానముకి బుధవారం అమావాస్య రోజున కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కురుతిప్ల గ్రామం కు చెందిన హరి నారాయణ రెడ్డి, దివ్య వాణి,రిదీర వారి మొక్కుబడిగ 1తోలం బంగారం విరాళం ఇవ్వడం జరిగింది, వారికి దేవాలయ అర్చకులు దేవాలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేసి, వారి కి ఎల్లప్పుడూ శ్రీ పాగుంట స్వామి ఆశీస్సులు ఉండాలని కోరడమైనది.

## వార్డు అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

**- మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి**



చేవెళ్ల,మార్చి 18 (విజన్ ఆంధ్ర): ప్రజాప్రతినిధుల పాత్ర ప్రజాపాలనలో కీలకమని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 11వ వార్డులో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో చేవెళ్ళ మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డితో కలిసి పర్యటించి రోడ్లను శుభ్రం చేయించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. మున్సిపల్ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. డ్రైనేజీలు, రోడ్ల శుభ్రత, నీటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తడి – పొడి చెత్త వేరు చేసి వేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణానాయక్, సీనియర్ నాయకులు బాల్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ సభ్యుడు రవీందర్ గౌడ్, నాయకులు స్వామి గౌడ్, జగన్ గౌడ్, అజీజ్ (లియకత్), శివకుమార్ గౌడ్, కలీమ్, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి...

**- ఎమ్మార్వోకు బీజేపీ నాయకుల వినతి**

చేవెళ్ల,మార్చి 18 (విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... మండల పరిధిలో భూమి సమస్యలు, ఆదాయ, కుల, నివాస ధృవపత్రాల జారీ ఆలస్యమవుతున్నాయని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో లోపాలు ఉన్నాయని, అర్హులైన వారికి లబ్ధులు సకాలంలో అందడం లేదన్నారు.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రిషికేష్ గౌడ్, కార్యదర్శి మహేందర్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, గోటూరి జై శంకర్ గౌడ్, రామచంద్రయ్య, శంకర్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, వడ్డే గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 24న మండల ముఖ్య కార్యకర్తల సమావేశం...

**తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్...**

విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 18) : తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఈనెల 24వ తేదీన మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్యా దాసి ప్రభాకర్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకర పట్నం మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి హాజరైన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం ఆదేశం మేరకు శంకరపట్నం మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఈనెల 24 మంగళవారం రోజున మండల కేంద్రంలో నిర్వహించి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి తో పాటు సంఘం పూర్తి నియామకమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ సంఘ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేసి నూతన సంఘాన్ని ఏర్పాటు చేయుటకు తమ వంతు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ ,ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బొజ్జ రవి, మైస మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు తపుట్ల అంజయ్య, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు, పాల్గొన్నారు .

# మజీద్ ఈద్గా కమిటీ కి మాజీ సర్పంచ్ వంట పాత్రల విరాళం....

**మాజీ సర్పంచ్ మల్లయ్య కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం సోదరులు...**

విజన్ ఆంధ్ర( శంకర పట్నం మార్చ్ 18) : హిందూ ముస్లింలు బాయ్ బాయ్ అనే పదానికి అర్థం చేకూరే విధంగా గ్రామ మాజీ సర్పంచ్ రంజాన్ పురస్కరించుకొని రంజాన్ మాసంలో, ముస్లిం సోదరులకు మజీద్ ఈద్గా కమిటీకి తన వంతు సహాయముగా వంట పాత్రలను కొనుగోలు చేసి, ముస్లింలకు అందించి, హిందూ ముస్లిం భాయి భాయి అనే పదానికి నిదర్శనంగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ నిలిచాడు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కరీంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ వనపర్తి మల్లయ్య మానవత్వం సేవాభావంతో సాంఘిక సేవా కార్యక్రమాల్లో భాగంగా, తన వంతు సహాయముగా గ్రామంలోని ముస్లిం సోదరులకు 1లక్ష రూపాయల విలువ గల వంట పాత్రలను సొంత ఖర్చులతో



కొనుగోలు చేసి రంజాన్ నెల మాసంలో మజీద్ ఈద్గా కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాజీ సర్పంచ్ వనపర్తి మల్లయ్య కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ వనపర్తి కుమార్, గ్రామస్తులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు రేవంతన్న రంజాన్ తోఫా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామాలలో ఉన్నటువంటి ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా ప్రజా ప్రభుత్వం అందించినటువంటి రేవంతన్న తోఫాను స్థానిక ముస్లిం కుటుంబాలకు గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో అందించడం జరిగినదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు తెలిపారు. ఈ సందర్భంగా పోతారం ఎస్ గ్రామ సర్పంచ్ మామిడి చంద్రకళ ఉపసర్పంచ్ బొమ్మగాని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక ముస్లిం కుటుంబాలకు రేవంత్ అన్న రంజాన్ తోఫా అందించారు. అనంతరం మాట్లాడుతూ నెల రోజులు కఠిన ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగ జరుపుకుంటారని ప్రతి కుటుంబం సంతోషంగా సుఖ శాంతులతో రంజాన్ జరుపుకోవాలని ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందిస్తుందని అన్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు స్థానిక ముస్లిం కుటుంబాలు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాకొండ కస్తూరిబాయి పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ రమేష్ కుమార్



తెలకపల్లి,మార్చి 18 (విజన్ ఆంధ్ర)మండల పరిధిలోని రాకొండ కస్తూరిబాయి పాఠశాలను బుధవారం డీఈవో రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు బాగా రాయాలని పలు సూచనలు చేశారు అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని సూచించారు విద్యార్థులకు అందించే వంటకాలు పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

## దాతల సహకారం.. దోసపహాడ్ పాఠశాల ప్రగతికి సోపానం

పెన్‌పహాడ్, మార్చి 18( విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో దాతల సహకారం మరువలేనిదని, పూర్వ విద్యార్థులు అందించే చేయూత పాఠశాల అభివృద్ధికి ఒక వరమని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నరసయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన రెండు వేర్వేరు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.

**రక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు:**

పాఠశాల గ్రామానికి దూరంగా ఉండటం, ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. కిటికీలు ధ్వంసం చేయడం, మద్యం సీసాలు విసరడం వంటి సమస్యలను పూర్వ విద్యార్థి కొడిదల విశాల లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ. 20,000 నగదును పాఠశాలకు అందజేశారు.

**గోడలపై కొలువుదీరనున్న అబ్దుల్ కలాం:**

పాఠశాల గోడలపై జాతీయ నాయకుల చిత్రాలను వేయించే



కార్యక్రమంలో భాగంగా.. స్థానిక ఆర్‌ఎంపీ డాక్టర్ కన్న కవిత జనార్దన్ ముందుకు వచ్చారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటాన్ని వేయించడానికి ఆమె రూ. 3,000 నగదును ఆర్టిస్ట్ పెద్దపంగ కరుణానిధికి అందజేశారు.

**అందరూ భాగస్వాములు కావాలి:**

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. దాతల చొరవ అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో గ్రామంలోని ఎన్‌ఆర్‌ఐలు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, యువకులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా కొనసాగిన మున్సిపల్ సర్వ సభ్య సమావేశం...





బోధన్, మార్చి18 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ మున్సిపల్ సర్వ సభ్య సమావేశం ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగింది. మున్సిపల్ సమావేశపు హాలులో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో 27ఎజెండా లకు గాను 27ఎజెండా లు ఆమోదించారు. అభివృద్ధి పనుల కోసం 15వ ఆర్థిక నిధులతో 15లక్షలు,25లక్షలు ఎల్ఆర్ఎస్ నిధులు కేటాయించారు.

## ఉగాది పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలి

### ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది: గూడెం రాములు యాదవ్

మర్పల్లి, మార్చ్ 18 (విజన్ ఆంధ్ర):మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలను గూడెం రాములు యాదవ్ హృదయపూర్వకంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే విశిష్టమైన పండుగ అని పేర్కొన్నారు.కొత్త సంవత్సరానికి నాంది పలికే ఈ శుభదినం ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎదురైన కష్టాలను మరచి, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని ప్రజలను ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త లక్ష్యాలు, విజయాలు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మర్పల్లి మండల అభివృద్ధికి వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తినలేని కృషిచేసి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు పరితపిస్తున్నారని త్వరలోనే మండలం రూపురేఖలు మారిపోనున్నట్టు ఆయన అన్నారు. మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని, ముఖ్యంగా యువత సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా, అభివృద్ధి దిశగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి సంతోషం, ప్రతి మనసుకు ఆనందం నింపేలా ఈ ఉగాది పండుగ మారాలని ఆకాంక్షించారు. ఈ ఉగాది సందర్భంగా ప్రజలందరికీ శుభం, శాంతి, సమృద్ధి కలగాలని, ప్రతి కుటుంబంలో చిరునవ్వులు పూయాలని, ప్రతి మనసులో ఆశలు నిండాలని గూడెం రాములు యాదవ్ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.



## అసెంబ్లీలో నియోజకవర్గ ప్రజల బాధలు వినిపించిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ మార్చి 18 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ అసెంబ్లీలో అలంపూర్ నియోజకవర్గ ప్రజల బాధలను ఎమ్మెల్యే విజయుడు తన గొంతుకతో వినిపించాడు. సరిహద్దు లో ఉన్న తమ ప్రాంతం లో నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, పడుతున్న అవస్థలు గురించి వివరించారు. అలంపూర్ నియోజక వర్గం నుండి అత్యవసర వైద్య సేవల కోసం హైదరాబాద్ రావాలంటే నాలుగు గంటల సమయం పడుతుందని దీని వల్ల ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని అన్నారు. అలంపూర్ చౌరస్తా లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి లో సిబ్బంది లేరని, వెంటనే సిబ్బంది ని ఏర్పాటు చేయాలని,ఒకటి డయల్ సిస్ సెంటర్ ఏర్పాటు, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. కర్నూల్ లో పేదలు, మధ్య తరగతి వాళ్ళు, విలేకరులకు, ఉద్యోగస్తులకు వైద్యం అందేలాగా ఆరోగ్య శ్రీ వర్తింప చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఐజ పట్టణంలో ఒక అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు ఆవశ్యకత ను వివరించారు. అప్పులు చేసి వ్యాపారాలు పెట్టుకుంటే అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాల వల్ల వ్యాపార సంస్థలు బుగ్గి పాలవుతున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకుని అగ్ని మాపక కేంద్రం మంజూరు చేయాలని కోరారు. వీటిపై మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించారు.

## సిల్వర్ డేల్ స్కూల్లో అగ్నిమాపక అవగాహన సదస్సు

చేవెళ్ల,మార్చి 18 (విజన్ ఆంధ్ర): అగ్ని ప్రమాదాలపై ముందస్తు జాగ్రత్తలతోనే ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్లో నిర్వహించిన అగ్నిమాపక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు భద్రతా చర్యల ప్రాముఖ్యతను వివరించారు. ఫైర్ ఫైటర్స్ గోపాల్, ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి విద్యార్థులకు అగ్ని ప్రమాదాలకు దారితీసే కారణాలు, వాటి నివారణ మార్గాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాయోగికంగా చూపించారు. పరిసరాల్లోని భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, రద్దీ ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించకుండా పాటించాల్సిన మెలకువలను వివరించారు. పాఠ్యపుస్తకాలలోని విజ్ఞాన శాస్త్రాన్ని అనుసంధానం చేస్తూ అగ్ని ప్రమాదాలను సులభంగా ఎలా నివారించాలి, ప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన చికిత్సా విధానాలపై స్పష్టత ఇచ్చారు.



కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ మోహన్ చారి, ప్రిన్సిపల్స్ సునీత రెడ్డి, చేవెళ్ల అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి

గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీసు సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని గొంగోళ్ల ఈశ్వర్ బి బి సి ఎస్ అధ్యక్షుడు, సింగవరం-1 గ్రామ సర్పంచ్ అన్నారు. ప్రతి గ్రామంలో సాయంత్రం 5 గంటల వరకు పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేటట్లు పనిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగస్వామి బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్, బి బి సి ఎస్ . టౌన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కార్యదర్శి అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



దౌల్తాబాద్, మార్చ్ 18(విజన్ ఆంధ్ర): మండలంలోని కోనయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులకు ఉగాది పండుగ యొక్క ప్రాముఖ్యత, సంప్రదాయాలు, సంస్కృతి గురించి ప్రధానోపాధ్యాయురాలు మెహరాజ్ ఉపాధ్యాయురాలు సుకన్య వివరించారు. ఉగాది పచ్చడి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ, జీవితం లో తీపి, చేదు, పులుపు, ఉప్పు వంటి అనుభవాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని అందించారు.

## కెజీబీవి పాఠశాలలో పిచ్చి మొక్కలు తొలిగించిన ఏఎమ్మార్

మల్హర్, మార్చి 18 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి బ్లాక్ 01 పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాలమేరకు బుధవారం సియస్ఆర్ నిధుల ద్వారా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలని తొలగించి మట్టితో చదును చేసే పనులు ప్రారంభించారు. ఏఎమ్మార్ సంస్థ ప్రతినిధులు సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఎస్టేట్స్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి పనులను పర్యవేక్షించారు. ఏఎమ్మార్ మైన్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సదానందం, అసిస్టెంట్ మేనేజర్ నరేష్, సియస్ఆర్ సూపర్వైజర్ రజాక్, బొబ్బిలి నరేష్ పనులను ప్రారంభించారు. పాఠశాల పరిసరాల శుభ్రత: విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ఏఎమ్మార్ సంస్థ పనులు నిర్వహించడం పట్ల కెజీబీవి పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య హర్షం వ్యక్తం చేశారు.

## సేవాలాల్ దీక్ష వాసుల పాదయాత్ర విట్టోలి తండా నుండి ప్రారంభం

ముధోల్ :మార్చ్ 18:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలం విట్టోలి తాండాలోని జగదంబ మాత ఆలయం వద్ద నుంచి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష వాసుల పాదయాత్ర మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ పాదయాత్ర ఐదు రోజుల్లో 270 కిలోమీటర్లు ప్రయాణించి పౌరదేవి చేరుకుంటుంది.

విట్టోలి తాండాలోని జగదంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులతో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఉదయం 7.30 గంటలకు సేవాలాల్ దీక్ష వాసులు, భక్తులు పౌరదేవి లక్ష్యంగా తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు భక్తిగీతాలు ఆలపిస్తూ, హారతులతో వారికి వీడ్కోలు పలికారు.

సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ఈ పాదయాత్ర విజయవంతం కావాలని తాండా వాసులు ఆకాంక్షించారు. విట్టోలి తాండా నుంచి పౌరదేవి వరకు సుమారు 270 కిలోమీటర్ల దూరాన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పాదయాత్రలో పాల్గొంటున్నవారు తెలిపారు. పాదయాత్ర ముగిసిన అనంతరం, మహుర్, రువ్విఘడ్ ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాలను సందర్శించి, శ్రీరామ నవమి పర్వదినాన పౌరదేవి, ఇతర దేవాలయాల్లో దర్శనం చేసుకోనున్నట్లు భక్తులు వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక యాత్రలో సేవాలాల్ దీక్ష వాసులతో పాటు, పలువురు భక్తులు, తాండా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. ఈ పాదయాత్ర ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగుతోంది.

# చౌటకూర్ గ్రామం శ్రీశ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవ జాతర

## 925 ఏళ్ల క్రితం నాటి పురాతన ఆలయం





చౌటకూర్ మార్చి 18( విజన్ ఆంధ్ర) :– చౌటకూర్ మండల కేంద్రంలో వెలసిన అత్యంత పురాతన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలు ముందుకు సాగుతున్నాయి. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం వెలుగొంటున్నారు శ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరులు. ప్రతి ఏటా ఉగాది పర్వదినాన ప్రారంభమయ్యే ఈ జాతర మూడు రోజులపాటు వైభవంగా జరుగుతోంది.సంగారెడ్డి పట్టణానికి 20 కిలోమీటర్ల దూరంలో, నాందేడ్ 161 జాతీయ రహదారికి ఆనుకున్న చౌటకూర్ గ్రామంలో ఈ ఆలయం ఉంది. గ్రామ మధ్యలో విరాజిల్లుతున్న ఈ క్షేత్రం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అడిబొడ్డున 2.5 ఎకరాల విస్తీర్ణంలో సువిశాలంగా ఆహ్లాదకర వాతావరణంలో ఆలయం అలరారుతోంది. ఆలయం వెనుక వైపు కోనేరు పటిష్టమైన రాళ్లతో నిర్మించారు.పూజారి తీర్థాల రామకృష్ణ పంతులు తెలిపిన వివరాల ప్రకారం, పరాభవనామ సంవత్సర చైత్ర శుక్ల పాడ్యమి, మార్చి 19 (గురువారం) నుంచి ఉగాది శుక్ల తృతీయ, మార్చి 21 (శనివారం) వరకు మూడు రోజులు రథోత్సవ జాతర జరుగుతుంది. భక్తులందరినీ పాల్గొని ఆశీర్వాదం పొందాలని ఆయన ఆహ్వానించారు.కార్యక్రమాల వివరాలు:మార్చి 19 (గురువారం): ఉదయం ద్వజారోహణ, అభిషేకం. మధ్యాహ్నం 3 గంటలకు పంచాంగ శ్రవణం. సాయంత్రం 4 గంటలకు బండ్లు తిరుగుట. రాత్రి స్వామివారి రథోత్సవం.మార్చి 20 (శుక్రవారం): సాయంత్రం పోచమ్మ, దుర్గమ్మ గ్రామ దేవతల ఊరేగింపు, బోనాలు. రాత్రి అగ్నిగుండాలు.మార్చి 21 (శనివారం): ఉదయం గోపాల కాల్వాలు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పాచి బండ్లు తిరుగుట. రాత్రి రథం తిరిగి ప్రతిష్ఠ, లంకాదహనం.ఈ మహాపర్వంలో అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వాముల ఆశీస్సులు పొందాలని, భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# మార్కెట్లలో పరిశుభ్రతపై కఠిన చర్యలు –– నాలుగు దుకాణాలకు జరిమానా

## 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా గాజులరామారం సర్కిల్‌లో ప్రత్యేక తనిఖీలు



గాజులరామారం, మార్చి 18 (విజన్ ఆంధ్ర); 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో 13వ రోజు కార్యకలాపాలు ముమ్మరంగా కొనసాగాయి. ఈ సందర్భంగా షాపూర్ నగర్ మార్కెట్, ఉషోదయ కాలనీ కూరగాయల మార్కెట్లలో ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్లలో కూరగాయలు, పండ్ల విక్రయ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, వారాంతపు మార్కెట్ల మ్యాపింగ్ ప్రక్రియను కూడా చేపట్టారు. వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేయడానికి ప్రతి దుకాణదారుడు రెండు బిన్‌లు (ట్విన్ బిన్‌లు) ఏర్పాటు చేసుకోవాలని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి ఉప కమిషనర్ స్వయంగా తనిఖీలు నిర్వహించి, పరిశుభ్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు అయ్యేలా పర్యవేక్షించారు. పరిశుభ్రత పాటించని దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, మొత్తం నాలుగు దుకాణాలకు రూ.4,100 జరిమానా విధించి వసూలు చేశారు. మార్కెట్లలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించకపోతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు కలిసి పరిశుభ్రమైన వాతావరణం కోసం సహకరించాలని కోరారు.

## నిరుపేద ముస్లిం సోదరులకు ఈద్ రంజాన్ తోఫా పంపిణీ



బూర్గుపాడు మండల ప్రతినిధి మార్చ్ 18 (విజన్ ఆంధ్ర ) : బూర్గంపాడు, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ క్రమంలో బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కట్ట ప్రసాద్ ఆధ్వర్యంలో, వీడీసీ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ సమక్షంలో మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ తోఫాలు అందజేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బూర్గంపాడు మండలం సారపాక మసీదులో రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా సర్పంచ్ చేతుల మీదుగా మరియు సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో మసీద్ సదర్ మహమూద్ ఖాన్ కాజా దుగ్గంపూడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు

## రైతు భరోసా పథకం యాసంగి 2025-26

**- దరఖాస్తులకు గడువు మార్చి 25**

**- మండల్ వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్**

జహీరాబాద్ మార్చ్ 18 (విజన్ఆంధ్ర) : రైతు భరోసా పథకం యాసంగి 2025-26 కింద మండలంలోని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఝరాసంగం మండల్ వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్ సూచించారు. కొత్తగా జారీ చేసిన పట్టా పాస్‌బుక్స్ (28-02-2026 వరకు పొందినవి) లేదా డిజిటల్ సైన్ అయిన పాస్‌బుక్స్ కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేయని రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జెరాక్స్ కాపీలతో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వెంకటేష్ పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా మార్చి 25, 2026ని నిర్ణయించారు. ఈ సందర్భంగా కృష్ణాపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సంపత్, రామప్ప, లింగన్న, తుక్కన్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.



# జెస్సి గ్రెస్సి పౌండషన్ తరుపున ఇంటి పై రేకులు,సిమెంట్ పైపుల సహాయం

**-పేద ప్రజలకు అండగా యువ నాయకులు తలారి శ్రీనివాస్**



అందోల్ /సంగారెడ్డి మార్చ్18(విజన్ ఆంధ్ర ):అకాల వర్షానికి వట్ పల్లి మండలం భూత్కూర్ గ్రామంలోని గొర్లిల్ల నర్సమ్మ ఇల్లు గాలి వానకు పక్షికంగా దెబ్బతిని వారు ఉండటానికి వీలు లేకుండా ఉండటంతో వారికీ జెస్సి గ్రెస్సి పౌండషన్ తరుపున యువ నాయకులు తలారి శ్రీనివాస నర్సమ్మ గృహానికి సరిపడా రేకులు, సిమెంట్ పైపుల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ ఆపదలో ఆదుకున్న శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పట్లోళ్ల వినోద్ పటేల్,చేవెళ్ల మాజీ సర్పంచ్ సంగమేష్,వార్డ్ మెంబర్ బుమవ్వ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోష తదితరులు పాల్గొన్నారు

## నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో సత్తా చాటిన ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని....

పినపాక, మార్చి 18(విజనఆంధ్ర): నవోదయ ఎంట్రన్స్ పరీక్షలోఈ బయ్యారంలో గల ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని శేరు వేదాన్సిక అత్యంత ప్రతిభ కనబరచి 17వ ర్యాంకును సొంతం చేసుకొని, ఆరవ తరగతికి సీటు సాధించారని ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాధారణ విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలలో సత్తా చాటేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంకల్ప స్కూల్ లో ముందస్తు ఉగాదివేడుకలు

ముధోల్ :మార్చ్ 18:విజన్ ఆంధ్ర ముధోల్ : మండల కేంద్రమైన ముధోల్ లోని సంకల్ప స్కూల్లో బుధవారం ముందస్తు ఉగాది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ శేషరావు రాథోడ్ మాట్లాడుతూ.. ఉగాది అంటే తెలుగువారి ముఖ్యమైన పండుగ అని అన్నారు. తెలుగు సంవత్సరం పండుగ నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు దేశం పుట్టినిల్లని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మేజర్ పంచాయతీలో కోతుల బెడదకు చెక్

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల**



చర్ల, మార్చి 18 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో గత కొంతకాలంగా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కోతుల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ప్రత్యేక చొరవతో పట్టణంలో కోతుల బెడదను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపట్టారు,

ప్రజల ఇబ్బందులపై తక్షణ స్పందన

పట్టణంలోని ప్రధాన వీధులు, జనావాసాల మధ్య కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడటం, తినుబండారాలను ఎత్తుకెళ్లడం, చిన్నారులపై దాడి చేయడం వంటి ఘటనలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచ్ గమనించారు. ఈ సమస్యను తీవ్రంగా పరిగణించిన ఆమె, వెంటనే రంగంలోకి దిగారు.

బోన్లతో కోతుల బంధనం

కోతులను పట్టుకోవడానికి అనుభవజ్ఞులైన బృందాన్ని పిలిపించి, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక బోనులను ఏర్పాటు చేయించారు, గత కొన్ని రోజులుగా సాగిన ఈ ఆపరేషన్‌లో సుమారు 150 కోతుల వరకు ఉన్నాయని వాటిని విజయవంతంగా పట్టుకొని, పట్టుబడ్డ కోతులను అటవీ అధికారుల సమక్షంలో జనసంచారం లేని సురక్షితమైన అటవీ ప్రాంతాలకు తరలించాలని ఆలోచన చేశారు,

ప్రజల ఆరోగ్యంతో పాటు వారి భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. పట్టణంలో కోతుల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం అని ఇకపై ప్రజలు ధైర్యంగా ఉండే విధంగా ప్రణాళిక రూపొందించామని మరికొద్ది రోజుల్లోనే పూర్తిగా కోతుల బెడద లేకుండా చేస్తామని

పూజారి సామ్రాజ్యం తెలియచేశారు,

హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఏళ్ల తరబడి వేధిస్తున్న కోతుల సమస్యను పరిష్కరిస్తున్నందుకు పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు సర్పంచ్ పూజారి సామ్రాజ్యంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు . నిత్యం రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లలో ఇప్పుడు కోతుల భయం పోయే విధంగా చేస్తున్నందుకు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధిని సమాధి చేస్తున్న మోడీ సర్కార్

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 18( విజన్ ఆంధ్ర ) : మాహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని ఉపాధి కార్మికులకి అందకుండా దొరకకుండా అంబానీకి ఆదానీల కు దగ్గరకు చేరువయ్యే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఉపాధి పనిని సందర్శిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు కోయగూడెం పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల ని సందర్శించారు రెండు ఫోటోలు పేరుతో మధ్యాహ్నం రెండింటి దాకా ఉంచుతున్నార ని యాప్ డౌన్లోడ్ కావడం లేదని నెట్టు అందుకోవటం లేదని అనేకమైన ఇబ్బందులకు గురవుతున్న ఉపాధి కార్మికులు ఎర్రటి ఎండలో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు . పాత పద్ధతిలోని ఉపాధి పని ఉంచాలని విబి జి రామోజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని అదేవిధంగా 600 రూపాయలు రోజు కూలి ఇవ్వాలని అన్నారు పని దొరక్క చేసిన పనికి డబ్బులు రాక అనేక ఇబ్బందులతో ప్రజలు తల్లడిలుతున్నారు కానీ యుద్ధం పేరుతో గ్యాస్ 62 రూపాలు పెంచారని ఇది సామాన్యుడు కొనుక్కోలేని పరిస్థితి అంతే కాకుండా గ్యాస్ ధర పెరిగిందని హోటల్ మొత్తం మూతపడుతున్నాయని కట్టెలు కూడా దొరకటం లేదని ఈపరిస్థితి మోడీ నిర్వాకంవల్లే జరిగిందని తెలిపారు అమెరికాకు లొంగు పోయి దాసోహం అంటూ భారతీయుల ప్రయోజనాలను వారికి ప్రాణంగా పెట్టారని అన్నారు ఆదివాసీలను అడవుల నుంచి వెళ్ళగొట్టి మొత్తం భూభాగాన్ని దోపిడీకి అనుకూలంగా



మార్చుకోవాలని చూస్తున్నారని గిరిజనలు అంబానీలతో అధానిలతో పోరాడాల్సి వస్తుందని వివరించారు

అడవుల్లోనే కొండలు నీళ్ల గనులు ఇనుము అల్యూమినియం యురేనియం బొగ్గు వాటన్నిటిని స్వాధీనం చేసుకుంటున్నారని దీనికి గిరిజనులు అడ్డంగా ఉన్నారని మావోయిస్టులు వారికి అండగా ఉన్నారనే కారణంతో ఆపరేషన్ కగార్ పేరుతో వారిని చంపేస్తున్నారని తెలిపారు

ఈ కార్యక్రమంలో మడకం రామయ్య బంగారమ్మ తిరుపతమ్మ రమణ రాజేశ్వరి కుంజా లక్ష్మి సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# స.హ. చట్టం ఉద్యమకర్త బొడ్డేడ జగ్గఅప్పారావు (జగన్) విశేష కృషి

**జగన్ స్వయంకృషితో గవర్నమెంటు (ప్రభుత్వ) హాస్పటల్ లో పేదలకు అందుబాటులో థైరాయిడ్ పరీక్షలు, తన కృషి ఫలితంగా**

**కొన్ని వేల మంది పేద ప్రజలకు (రోగులకు)**



**ప్రయో"జనం"**

అనకాపల్లి జిల్లా :అనకాపల్లిలో గల ఎన్.టి.ఆర్. వంద పడకల హాస్పటల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అనకాపల్లి జిల్లా ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి పట్టణ,పల్లె ప్రాంతాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు అధిక సంఖ్యలో అనకాపల్లి

ఎ.టి.ఆర్. హాస్పటల్ కు వస్తుంటారు.



ముఖ్యంగా ఈ వైద్య పరీక్షలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రైవేటు వైద్యం చేయించుకోలేక సతమతమవుతున్న పేదలు ఎన్.టి.ఆర్ హాస్పటల్ ఒక వరంలా నిలిచిందని ఆపద్బాంధవునిలా నిలిచిందని ఘంటాపథంగా చెప్పవచ్చు.

పేద ప్రజలకు అనేక పరీక్షలను ఉచితంగా నిర్వహించి విలువైన వైద్యాన్ని అందించే అనకాపల్లి ఎన్.టి.ఆర్. హాస్పటల్ ప్రాధాన్యత ఎంతనేది మనం అర్థం చేసుకోవచ్చు.

ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ఎన్.టి.ఆర్. హాస్పటల్ లో అత్యంత విలువైన థైరాయిడ్ పరీక్షలు రెండు నెలలకు పైగా నిలిచిపోవడంతో పేద రోగులు ప్రైవేటులో వైద్యం చేయించుకోలేక నిరాశతో ఇంటి ముఖం పట్టడం జరుగుతుంది. దీంతో రోగులు మరింత అనారోగ్యానికి గురవుతున్నారు. పేద రోగులు అష్ట,కష్టాలు పడుతున్నారు. అయినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు. వైద్య పరీక్షలు నిలిచిపోయిన అంశం,పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు సామాజికవేత్త స.హ.

చట్టం, వినియోగదారుల హక్కు చట్టం ఉద్యమకర్త బొడ్డేడ జగ్గఅప్పారావు (జగన్) దృష్టికి రాగానే హాస్పటల్ యాజమాన్యం (అధికారులతో) మాట్లాడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను వివరించి థైరాయిడ్ పరీక్షలను తక్షణం అందుబాటులో తీసుకురావాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించిన హాస్పటల్ అధికారులు వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఫలితంగా కొన్ని వేల మందికి ప్రయోజనం చేకూరుతుంది.



## రంజాన్ పండుగ సోదరభావానికి నిలువుటద్దం
## -ముస్లింల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
## -తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్

పెన్ పహాడ్, మార్చి 18 ( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని మజీద్ ఏ బిలాల్ బుధవారం మతసామరస్యానికి వేదికైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్, ఎస్సై కస్తాల గోపికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని, పేద ముస్లిం సోదరులు సైతం పండుగను ఆత్మగౌరవంతో జరుపుకోవాలన్న ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం 'రంజాన్ తోఫా' కానుకలను అందిస్తోందని కొనియాడారు. అనంతరం తహసిల్దార్, ఎస్సై అధికారులు ఇద్దరు ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొని, స్వయంగా వారికి ఖర్జూరాలు తినిపించి ఉపవాస దీక్షలను విడిపించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన రంజాన్ తోఫా ప్రతి ముస్లిం కుటుంబంలో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ప్రతినిధులు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు



నేరడిగొండ: రాష్ట్రవ్యాప్త మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ఈరోజు నేరడిగొండ, వడ్డూర్, తేజాపూర్ మరియు కోర్టికల్ (బి) గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలు, యువత మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. డీఎస్పీ శివ నాయుడు, ఇచ్చోడ సీఐ రమేష్, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి, యువత వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో వాడ్డూర్ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ గ్రామా ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు

## బద్వేలు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో

బద్వేలు, మార్చి 18 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపాలిటి పాలకవర్గం సమయం పూర్తవడంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు బద్వేల్ మున్సిపాలిటీకి రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ను మున్సిపల్ ప్రత్యేక అధికారిగా నియమించడంతో బుధవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమక్షంలో రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్.పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీవోకు మున్సిపల్ కమిషనర్, మరియు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు



# జవహార్ నవోదయకు సత్యశోధక్ విద్యార్థిని ఎంపిక

నిజామాబాద్ మార్చ్ 18:( విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ జవహార్ నవోదయ విద్యాలయంలో 2026--27 విద్యాసంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశం కొరకు గత సంవత్సరం డిసెంబర్ మాసంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి మంగళవారం విడుదలైన ఎంపిక జాబితాలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని ఎం. హారిణి ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హారిణిని అభినందిస్తూ, ఆమె కృషి, పట్టుదల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. అనంతరం హారిణిని ప్రత్యేకంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుతూ తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని ప్రిన్సిపాల్ సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడమే కాకుండా సమాజ అభివృద్ధికి తమ వంతు



బాధ్యతగా ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రబింద్ర పాఠశాలలలో ఉగాది వేడుకలు

ముధోల్ :మార్చ్ 18:విజన్ ఆంధ్ర : విద్యార్థులు ముందస్తుగా ఉగాది పండుగను సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో సాంప్రదాయ వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఉగాది ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాటలు, నృత్యాలు, ప్రసంగాలతో అలరించారు. ఉగాది పచ్చడి ప్రత్యేకతను గురువులు వివరించి, కొత్త సంవత్సరాన్ని ఆశావాదంతో ప్రారంభించాలనే సందేశాన్ని అందించారు.

పాఠశాల ప్రిన్సిపాల్అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ, ఉగాది తెలుగు ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని, విద్యార్థులు మన సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండుగలు పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసే మంచి అవకాశాలని ఆయన అన్నారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు భారతీయ సంప్రదాయాలు, పండుగల విలువలను తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు.



కరస్పాండెంట్ రాజేందర్ ఉగాది కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు ప్రతీక అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండ్ రాజేందర్. డైరెక్టర్ పోతున్న యాదవ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరించండి అధ్యక్షా

### - అసెంబ్లీ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వేడుకోలు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 18, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ పరిధిలోని... దేగామ, పిప్పలకోటి, రాజురా, గౌలి గూడ ప్రాజెక్టులకు సంబంధించి..

దేగామ ప్రాజెక్టులో పెండింగులో ఉన్న 200 కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని ..

బోథ్ లో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో నెరడిగొండ మండలంలోని బొరిగామ గ్రామంలో అగ్నిప్రమాదం చోటు చేసుకొని ఇండ్లు మొత్తం నేలమట్టం అయిపోయాయని, కావున బోథ్ లో ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలి అని,

బోథ్ మండల కేంద్రంలో కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రిలో డాక్టర్ల కొరతను తీర్చాలని , అదేవిధంగా ఆసుపత్రి భవనం పూర్తి కావొస్తోంది దాని బిల్లులు పెండింగులో ఉన్నందుకు ఆగిపోయే పరిస్థితి కనిపిస్తోంది కాబట్టి బిల్లులు వెంటనే అందించాలి అని,

బోథ్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి అని,ఇచ్చొడ లో షాది ఖాన కొరకు 3 కోట్లు ఫైనాన్స్ పర్మిషన్ ఇస్తే ముస్లిం సోదరులకు రంజాన్ తోఫ అందించవచ్చని , బోథ్ నియోజకవర్గంలో పండిస్తున్న పత్తి, సోయా రైతులకు సైతం బోనస్ అందించి ఆదుకోవాలని అసెంబ్లీ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు.

# చిత్తడి నేలలతో పర్యావరణ ప్రయోజనాలు:

### - చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి:
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా, మార్చి 18,(విజన్ ఆంధ్రా); చిత్తడి నేలలతో (వెట్ ల్యాండ్స్) అనేక పర్యావరణ ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపుకు సంబంధించి, సంబంధిత అధికారులతో కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, బుధవారం సాయంత్రం కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చిత్తడి నేలలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో భాగంగా అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, సంయుక్తంగా క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహించాలని సూచించారు. చిత్తడి నేలల వల్ల భూగర్భ జలమట్టం పెరగడమే కాకుండా, జీవవైవిధ్యం పెంపొందుతుందని, వీటిని గుర్తించి, కాపాడుకోవడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను కేవలం



పర్యావరణ కోణంలోనే కాకుండా, పర్యాటక కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దే అవకాశం ఉందని, తద్వారా జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, అటవీ శాఖాధికారి (డిఎఫ్ఓ) సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తా: ఎన్ను గోవర్ధన్ రెడ్డి



చేవెళ్ల,మార్చి 18 (విజన్ ఆంధ్ర): ఉద్యమకారుల ఆశయాలను మండల వ్యాప్తంగా ప్రజలకు చేరవేస్తూ సేవ చేస్తానని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల మండలాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ను గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలో ఫోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ యాలాల మహేశ్వర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డిని మండలాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ స్ఫూర్తిని బలోపేతం చేస్తూ, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రంజాన్ తోఫా పంపిణీ నిరుపేద ముస్లింలకు ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అండ



బూర్గంపాడు, మండల ప్రతినిధి మార్చి 18 (విజన్ ఆంధ్ర )పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ క్రమంలో బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కట్ట ప్రసాద్ ఆధ్వర్యంలో, వీడీసీ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ సమక్షంలో మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ తోఫాలు అందజేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మైనార్టీ మంత్రి, షబ్బీర్ అలీ, ఫహీం ఖురేషి, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, టీఎస్ ఎఫ్‌డీసీ చైర్మన్ వీరయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోట దేవి ప్రసన్నతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈద్ తోఫా పంపిణీతో నిరుపేద ముస్లిం కుటుంబాల్లో ఆనందం నెలకొన్నదని, ఈ సందర్భంగా అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

## విద్యార్థినులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలి

### - సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్

దౌల్తాబాద్, మార్చ్ 18(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధా రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న విద్యార్థినుల గదులను పరిశీలించి, పరిశుభ్రత, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వంట గదిని సందర్శించిన సర్పంచ్ ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థినులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే వంటశాలలో శుభ్రత పాటించడంతో పాటు ఆహార పదార్థాల నిల్వ విధానంపై తగు సూచనలు ఇచ్చారు. వసతి గృహంలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలకృష్ణ,వార్డు సభ్యులున్నారు.

# సుగంధ రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ రూపొందించండి

### - స్పైసెస్ బోర్డు నూతన డిప్యూటీ డైరెక్టర్ రామన్న ను కలిసిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

మంగపేట మార్చి18; (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ సుగంధ పంటలు సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా, సాంకేతికంగా ఆదుకునేందుకు అవసరమైన పథకాల అమలుకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు వరంగల్ రీజనల్ నూతన డిప్యూటీ డైరెక్టర్ రామన్న ను జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి కోరారు బుధవారం వరంగల్ స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో కేరళ రాష్ట్రం నుండి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్పైసెస్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రామన్న కు సాంబశివరెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి ఆయనతో భేటీ అయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుగంధ మరియు వాణిజ్య పంటగా మిర్చి పెద్ద ఎత్తున సాగు అవుతుందని మిర్చి రైతుల కోసం స్పైసెస్ బోర్డు నుండి వచ్చే ఆర్థిక సంవత్సరంలో విరివిగా వివిధ పథకాల కింద నిధులు మంజూరు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు ఆర్థిక చేయూతతో పాటు సాంకేతిక సాగు పద్ధతులను ప్రోత్సహించేలా నిధులు మంజూరు చేయాలని తెలిపారు అదే విధంగా పసుపులో నూతన వంగడాల సాగును ప్రోత్సహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి పసుపు పరిశోధన స్థానం నుండి నూతన పసుపు వంగడాల విత్తనాలను రైతులకు పంపిణీ చేసేందుకు స్పైసెస్ బోర్డ్ తో కలిసి పని చేయుటకు తమ ఎఫ్ పి ఓ సిద్ధంగా ఉందని ఇందుకోసం ములుగు జిల్లా ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించాలని సాంబశివరెడ్డి కోరారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్పైసెస్ బోర్డు రీజనల్ సెమినార్ నిర్వహించాలని సూచించారు ఈ సందర్భంగా నూతన స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ రామన్న మాట్లాడుతూ వివిధ పథకాల నిధులు కోసం బోర్డు ప్రధాన కార్యాలయానికి కార్యాచరణ పంపిస్తామని నిధులు మంజూరు కాగానే అమలు చేస్తామన్నారు అదేవిధంగా త్వరలోనే అన్ని జిల్లాల్లోనూ పర్యటిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు స్థానిక అధికారులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రంలో బీజేపీ ఇచ్చిన హామీలను ముందు నెరవేర్చాలి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



నిజామాబాద్ మార్చ్ 18:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఈనెల 21వ తేదీన కలెక్టరేట్ ముట్టడి చేస్తామని అంటున్నారని బిజెపి ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు అని ముట్టడి చేస్తారా లేక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నందుకు ముట్టడి చేస్తున్నారా అని నగేష్ రెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు నల్లధనాన్ని బయటకు తీస్తామని ప్రతి పేదవాని అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు నల్లధనాన్ని బయటకు తీయనందుకు ముట్టడి చేస్తారని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు అని, స్థానిక ఎంపీ కేంద్రం నుండి నిజామాబాద్ జిల్లాకు ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకో రాలేదని జిల్లా అభివృద్ధి గురించి ఎంపీ ఆలోచించిందే లేదు అని, మాధవ నగర్ బ్రిడ్జి గత ఏడు సంవత్సరాలుగా నత్తనడకన నడుస్తున్న స్థానిక ఎంపీ పట్టించుకున్న పాపాన లేదు అని నగేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది అని నగేష్ రెడ్డి అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుంది అని, ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది, అదేవిధంగా రైతు సోదరుల కొరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, సన్నబియ్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, రైతు భరోసా ద్వారా ఎకరానికి సంవత్సరానికి 12,000 రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుంది. మహిళా సోదరీమణుల కొరకు ఉచిత ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరిగిందని, 80,000 ఉద్యోగాలు రాష్ట్రంలో కల్పించడం జరిగింది అని నగేష్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల వారికి సబ్సిడీలు ఇవ్వడం జరుగుతుంది కానీ రైతులకు గిట్టుబాటు ధర అందించడంలో విఫలం అయ్యిందని, నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది మంచి విషయమే కానీ కేంద్ర ప్రభుత్వం ఎందుకు మద్దతు ధర ప్రకటించడం లేదు అని నగేష్ రెడ్డి ప్రశ్నించారు. మద్దతు ధర ప్రకటించినప్పుడే పసుపు రైతులకు న్యాయం జరుగుతుంది అని నగేష్ రెడ్డి అన్నారు. బిజెపి చేస్తున్న ముట్టడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని నగేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లింగం, కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# సిపిఐ వైపు ప్రజల ఆకర్షణ పెరుగుతోంది

### - దుండిగల్‌లో 20 మంది సభ్యత్వం

### - కార్మికుల కోసం పోరాటమే కారణమని ఉమా మహేష్ వ్యాఖ్య



దుండిగల్, మార్చి 18 (విజన్ ఆంధ్ర); దుండిగల్ మండలంలోని దుండిగల్ గ్రామానికి చెందిన సుమారు 20 మంది గ్రామస్తులు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చేరారు. ఈ సందర్భంగా దుండిగల్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, కొత్తగా చేరిన వారికి సభ్యత్వ కార్డులు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడుతూ, నిజాయితీగా పనిచేస్తున్నందువల్లే ప్రజలు సిపిఐ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. సిపిఐ పార్టీలో చేరడం ద్వారా ఎలాంటి ఆర్థిక లాభాలు లేకపోయినా, సమాజానికి సేవ చేయాలనే తపనతో ముందుకు రావడం గొప్ప విషయమని అన్నారు. డబ్బులు, మద్యం, ఇతర ప్రలోభాలకు దూరంగా ఉండే పార్టీగా సిపిఐ నిలుస్తుందని తెలిపారు. కొత్తగా చేరిన కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, నిజాయితీతో సేవ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత విస్తరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, శ్రీనివాస్ పాల్గొని చేరిన వారికి సభ్యత్వ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో దుండిగల్ సిపిఐ నాయకులు స్వామి, మల్లేష్, వెంకటేష్, యాదగిరి, అన్సారీ, రాజు, చిత్తరి, నర్సింహా, శంకర్, ఆంజనేయులు, పోచయ్య, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

### - ఆడ పడుచులకు వరం ఈ పథకం - రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

షాబాద్, మార్చ్18(విజన్ ఆంధ్ర) షాబాద్ మండల కేంద్రంలో ఎం.పీ.డీ.ఓ కార్యాలయంలో మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య,రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి 26 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ పథకం పేద ప్రజలకు అండగా ఉంటుందని, ఆడ పడుచులకు ఆసరాగా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, ఎంఆర్ఓ అన్వర్, ఎంపీడీఓ అపర్ణ వివిధ గ్రామాల సర్పంచ్ లు గుండాల అశోక్,ప్రభాకర్ రెడ్డి,చెన్నయ్య,అశ్విని,శాంతమ్మ యాదయ్య,సవిత సుభాష్,నాయకులు జనార్ధన్ రెడ్డి,రాహుల్,నారంరెడ్డి,సుభాష్ రెడ్డి,శశిధర్ రెడ్డి ,శ్రీనివాస్,గౌరీ, కిషోర్ మహేష్,రఫీక్,ఇనాయత్ దయాకర్,సూర్య,జంగయ్య,పార్టీ కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేత...

బోధన్, మార్చ్18 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో ఇటీవలే అధికారికంగా ఘనంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రదాన సలహాదారు, బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం బోధన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విఠల్, బోధన్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చీల శంకర్, బోధన్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డిల చేతుల మీదుగా సంత్ సేవాలాల్ కమిటీ కి 66వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటి అధ్యక్షులు విశ్వనాథ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ గణేష్ నాయక్, ఉపాధ్యక్షులు మూడ్ తారచంద్ నాయక్, ధూప్ సింగ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల మాజీ అధ్యక్షులు సంజీవ్ నాయక్ తదితరులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి బోధన్ నియోజకవర్గంలోని యావత్ బంజారా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



## రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలి..

సూర్యాపేట మార్చి 18:(విజన్ ఆంధ్ర) రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 44వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తోఫా పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ మాసం విశేషం అయిందని అన్నారు.ముస్లిం మైనార్టీ సోదరులు, సోదరీమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ప్రతి కుటుంబానికి శాంతి, సంతోషం, సమృద్ధి తీసుకురావాలని, అల్లాహ్ ఆశీస్సులతో అందరూ



సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, ఇస్తారు రహమత్, షేక్ మన్సూర్ అలీ, బందు శ్రీధర్ బాబు, జహీర్, మన్సూర్, సాయి, సోహెల్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సీఎం సహాయనిధి అందాలి -- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



కుత్బుల్లాపూర్, మార్చి 18: (విజన్ ఆంధ్ర); నిరుపేదలకు ఆపన్నహస్తంగా నిలిచే ముఖ్యమంత్రి సహాయనిధిని (జవీ=ఖీ) అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బి.ఆర్.ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 126-జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురుచూస్తున్న పేదలకు సీఎం సహాయనిధి ఒక వరమని తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ మేరకు లబ్ధిదారుల వివరాలు: ఎనుముల ఆదిలక్ష్మి -- రూ. 50,000, యెన్నం భారతమ్మ -- రూ. 75,000, బోనం రామ సుబ్బారావు -- రూ. 2 లక్షలు, కమ్మరి గౌతమి -- రూ. 75,000, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, నాయకులు మెట్ల శ్రీను, సయ్యద్ సాజీద్, ముంతాజ్ అలీ, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ బ్రిడ్జ కింద నీటి నిల్వతో ఇబ్బందులు



జహీరాబాద్ మార్చ్ 18 (విజన్ఆంధ్ర) : పస్తాపూర్ బైపాస్ బ్రిడ్జ్ కింద వర్షపు నీరు భారీగా నిలిచిపోవడంతో రాకపోకలు కష్టసాధ్యంగా మారాయి. మోకాళ్ల లోతు వరకు నీరు నిల్వ ఉండటంతో వాహనాలు తరచూ నిలిచిపోతున్నాయి. ఈ పరిస్థితుల కారణంగా ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డులో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిల్వ నీటిని తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వడగళ్ల వర్షంతో పంటలకు నష్టం



జహీరాబాద్ మార్చ్ 18 (విజన్ఆంధ్ర): ఝరాసంగం మండలంలో మంగళవారం రాత్రి వడగళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతంగా ఝరాసంగం నిలిచినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మండలంలో 4.93 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వెల్లడించారు. జహీరాబాద్‌లో 2.9 సెంటీమీటర్లు, మునిపల్లిలో 3.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కారణంగా చేతికొచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా రబీ సీజన్‌లో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, గోధుమ, శనగ పంటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. బర్దిపూర్, ఝరాసంగం, కృష్ణాపూర్, కుప్పానగర్, చిలేపల్లి, సిద్ధాపూర్, కక్కెరవాడ, దేవరంపల్లి, ఏడాకులపల్లి తదితర గ్రామాల్లో పంటలు ప్రభావితమయ్యాయి. అదేవిధంగా, ఈదురుగాలులతో మామిడి తోటల్లో ఉన్న పిందెలు నేలరాలడంతో రైతులకు మరింత నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అగ్ని ప్రమాదంలో సహాయక చర్యలు చేపట్టి గాయపడిన మాజీ కార్పొరేటర్ దివాకర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ ఇంచార్జి

### ప్రగతి నగర్ ఘటనలో కాలుకు ఫ్రాక్చర్ -- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 18 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ 2వ వార్డ్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ ఇటీవల ప్రగతి నగర్‌లో జరిగిన ఫర్నిచర్ షాప్ అగ్ని ప్రమాద సమయంలో ధైర్యంగా ముందుండి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో ప్రజలను రక్షించేందుకు కృషి చేస్తూ ఆయనకు కాలు ఫ్రాక్చర్ కావడం గమనార్హం. ఈ ఘటన నేపథ్యంలో, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ రోజు దివాకర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో భాగంగా ప్రాణాల పణంగా పెట్టి పనిచేసిన దివాకర్ సేవలను ఆయన అభినందించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని దివాకర్‌కు ధైర్యం చెప్పారు. స్థానికంగా ఈ ఘటన చర్చనీయాంశంగా మారగా, దివాకర్ చూపిన సేవా భావానికి ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# మహిళల సాధికారతే సమాజ పురోగతికి పునాది: కొలన్ హన్మంత్ రెడ్డి



## ప్రగతి నగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

కుత్బుల్లాపూర్, మార్చి 18 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్‌లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బుధవారం నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోనల్ చైర్‌పర్సన్, ట్రస్ట్ ఫౌండర్ ఢ చైర్‌పర్సన్ నల్లమల్లి జయలక్ష్మి (రాధ), ఉపాధ్యక్షులు జిల్లా శ్రీదేవి, కల్చరల్ కమిటీ చైర్‌పర్సన్ దేవరశెట్టి శ్రావంతి, ట్రస్ట్ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# పాపయ్యకుంటలోకి మురికినీరు రాకుండా చర్యలు చేపట్టాలి

### కాలుష్యంతో భూగర్భ జలాలకు ముప్పు -- డిప్యూటీ ఇంజనీర్‌కు మెమొరండం అందజేసిన ఆకుల సతీష్

నిజాంపేట్, మార్చి 18 (విజన్ ఆంధ్ర); నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న పాపయ్యకుంటలోకి తురక చెరువు నుంచి మురికినీరు చేరుతున్న సమస్యపై కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ నాయకత్వంలో స్థానికులు నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్ వసంతను కలిసి మెమొరండం సమర్పించారు.
ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, సుమారు ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాపయ్యకుంట ఒకప్పుడు మంచినీటి వనరుగా ఉండేదని, అయితే 2022లో తురక చెరువు నుంచి మురికినీటి కాలువను కలపడంతో చెరువు కాలుష్యానికి గురైందని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు కలుషితమవడంతో పాటు పరిసర ప్రాంతాల్లో దోమల సమస్య పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
అలాగే పాపయ్యకుంట నుంచి సిరి బాలాజీ అపార్ట్‌మెంట్స్ వరకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్ కాల్వ సరిగా లేకపోవడంతో మురికినీరు, వర్షపు నీరు రోడ్లపైకి చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నదని తెలిపారు. తురక చెరువు నుంచి వచ్చే మురికినీటిని రాజధాని స్కూల్



నుంచి రెడ్డి అవెన్యూ గేటు వద్ద ఉన్న ఎస్ఎన్‌డీపీ వరకు మళ్లించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే పైప్‌లైన్ వ్యవస్థను సరిచేయాలని అధికారులను కోరారు.
ఇప్పటికీ చర్యలు తీసుకోకపోతే కాలనీ వాసులతో కలిసి పాపయ్యకుంట వద్ద మురికినీరు వచ్చే కాలువను మూసివేయడమే కాకుండా, సంబంధిత అధికారులపై హైకోర్టు మరియు మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.
ఈ అంశంపై స్పందించిన డిప్యూటీ ఇంజనీర్ వసంత, సమస్యను పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, మహేష్ గుప్తా, మాధవరావు, అరుణ్ రావు, పాండవ తదితరులు పాల్గొన్నారు.

# వనగండ్ల వర్షంతో మామిడి పూత, కాయలు మొత్తం రాలిపోయాయి..

## - రైతులు భారీ నష్టం !

చౌటకూర్ మార్చి 18( విజన్ ఆంధ్ర) :- పుల్కల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం భారీగా కురిసిన వనగండ్ల వర్షం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. మామిడి పూతలు, కాయలు మొత్తం రాలిపోయి మారిపోవడంతో అక్కడి రైతులు భారీ నష్టానికి గురయ్యారు. పెద్దిరెడ్డిపేట పలు గ్రామాల్లో మిషన్ భగీరథ ప్రాంతంలో కూడా ఈ వర్షాలు గుర్తింపకుండా కురిసి, పొలాలను తెల్లటి మంచు రాళ్లతో నింపేశాయి.పుల్కల్ మండలంలోని పెద్దిరెడ్డిపేట, మిషన్ భగీరథ ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం నుంచి భారీగా వర్షాలు కురువగా . వనగండ్లు, మొత్తం భారీగా కురిసి పొలాల్లో మంచు లాంటి తెల్లని రాళ్లతో కప్పబడ్డాయి. ముఖ్యంగా మామిడి పొలాల్లో పూతలు, కాయలు గాలికి రాలిపోగా వర్షం కన్నీరు మారింది. ఈ ప్రాంతంలో మామిడి సాగు చేసిన రైతులు ఈసారి పెద్ద ఆశలతో పంటలు పండించుకునేందుకు సిద్ధమయ్యారు. కానీ ఈ అకాల వర్షాలతో వారి కష్టాలు వృథా అయ్యాయి.అక్కడి రైతులు చెబుతున్నారు.. "ఇంత భారీగా వనగండ్లు ఏనాడు గతంలో వర్షాలలో రాలేవు. మా మామిడి పూత మొత్తం దెబ్బతిని, కాయలు అన్నీ పడిపోయాయి. ఈ ఏడాది పంటలో పెద్ద నష్టం జరిగింది" అని. పెద్దిరెడ్డిపేట గ్రామంలో మాత్రమే కాకుండా, పుల్కల్ మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి. మిషన్ భగీరథ ప్రాంతంలోని పొలాలు తెల్లటి మంచు రాళ్లతో నిండిపోయి, పూర్తిగా మార్పు మీద మార్పు చెందాయి. రైతులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. "ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి, నష్టపరిహారం చెల్లించాలి. మా పొలాలు పూర్తిగా నాశనమయ్యాయి" అని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక మండల అధికారులు ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రతిస్పందన ఇవ్వలేదు. ఈ నష్టాలు ఎంత భారీగా ఉన్నాయో అంచనా వేయడానికి స్థానిక అధికారులు స్థలాలకు చేరుకోవాలని రైతులు కోరుతున్నారు.పుల్కల్ మండలంలో ఈ రకమైన అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాలు కలిగిస్తున్నాయి. ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకుంటూ, రైతులకు సహాయం అందించాలని కోరుతున్నారు.



## రంజాన్ కానుకలు పంచడంతో ఈద్ సంబ్రమం!

### రమజాన్ పండుగ సందర్భంగా మైనారిటీలకు

# ఈద్-క తోఫా!

చౌటకూర్ మార్చి 18( విజన్ ఆంధ్ర) చౌటకూర్ మండల కేంద్రంలో రమజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున ముస్లిం సోదరులకు ఈద్-క తోఫా (రంజాన్ కానుకలు) పంపిణీ చేశారు.సోదరీ సోదరులకు ఆనందాన్ని అందించే ఈ కార్యక్రమం జిల్లాలో సామరస్యాన్ని పెంచుతోంది. మంత్రి వర్యుల మార్గదర్శకత్వంలో జరిగిన ఈ ఈద్ సంబ్రమంలో అందరూ సంతోషంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి సుభాష్ రెడ్డి, చౌటకూర్ సర్పంచ్ పార్కల రాంరెడ్డి, తహసీల్దార్ కిష్టయ్య, ఎంపీడీవో శంకర్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, వర్కల రమేష్, రామా గౌడ్, మొగులయ్య, వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, చక్రపాణి, గోరేమియా, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు ప్రజాసేవకు వినియోగిస్తా: గౌండ్ల కృష్ణ గౌడ్

### - కృష్ణ గౌడ్ ను సన్మానించిన న్యాయవాదులు



చేవెళ్ల,మార్చి 18 (విజన్ ఆంధ్ర): పార్టీ బలోపేతంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని బీజేపీ జిల్లా కార్యదర్శి, న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు. ఇటీవల బిజెపి జిల్లా కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన ఆయనను చేవెళ్ల న్యాయవాదులు స్థానిక కోర్టు ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... ఆయనకు వచ్చిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు న్యాయం చేకూరేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... పార్టీ అభివృద్ధి, సామాజిక సేవ రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానన్నారు. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో వాసవి పాఠశాల విద్యార్థి గణేష్ ప్రతిభ

తానూర్,మార్చి 18(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని వాసవి పాఠశాల విద్యార్థి అవధూతవార్ గణేష్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచాడు, ఈ పరీక్షలో అతను 100 మార్కులకు గాను 94 మార్కులు సాధించి, 71వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు,?ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం గణేష్‌ను ఘనంగా సన్మానించింది,ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నరసయ్య, ప్రిన్సిపాల్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కష్టపడి చదివితే అసాధ్యమైనది ఏదీ లేదని నిరూపించాడని, గణేష్ భవిష్యత్తులో మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు,?ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్, మమత, పుష్పశ్రీ, అఖిల, పూజ, దివ్య, సమీన, నీరజ, నవనీత, రూప, నక్షత్ర, ప్రియాంక విద్యార్థులు పాల్గొన్నారు.